జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
94402 31967

రంగారెడ్డి | శుక్రవారం 2 అక్టోబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 69 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com




# ఖైరతాబాద్ ఉప ఎన్నికకు బ్రేక్!

ఎన్నికల పిటిషన్ తేలే వరకు ఉప ఎన్నిక వద్దు

హైకోర్టును ఆశ్రయించిన కాంగ్రెస్ నేత విజయారెడ్డి

గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుల ప్రస్తావన

కీలకంగా ఈసీ వర్సెస్ టీఆర్ఎస్ కేసు ఉత్తర్వులు

సీజే ధర్మాసనం ఏ నిర్ణయం వెల్లడిస్తుందా అని సర్వత్రా ఉత్కంఠ





**హైదరాబాద్:**
ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహణకు బ్రేక్ పడనుంది. తాను దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్ తేలే వరకు ఉప ఎన్నిక నోటిఫికేషన్ ఇవ్వొద్దని 2023 ఎన్నికల నాటి కాంగ్రెస్ అభ్యర్థి విజయారెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ ఇంకా పెండింగ్‌లో ఉంది. ఈ పిటిషన్‌పై తుది తీర్పు వెలువడే వరకు ఉప ఎన్నిక ఆపేలా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని ఆమె కోరారు. ఎన్నికల నిర్వహణకు న్యాయపరమైన చిక్కులు ఉన్నాయని ఈసీ కూడా అంగీకరించడంతో ఉప ఎన్నిక ఇప్పట్లో జరిగే అవకాశం కనిపించడంలేదని నిపుణులు అంటున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా విజయారెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌పై పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో దానం విజయం సాధించారు. అనంతరం ఎన్నికల అఫిడవిట్‌లో భార్యతోపాటు తనపై ఆధారపడిన వారి ఆస్తుల వివరాలను పూర్తిగా వెల్లడించలేదని, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు పంపిణీ చేశారని ఆరోపిస్తూ విజయారెడ్డి 2024, జనవరి 20న ఎన్నికల పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం.. నాగేందర్‌కు నోటీసులు కూడా జారీ చేసింది. ఈ పిటిషన్ 2024, డిసెంబర్ తర్వాత విచారణకు రాలేదు.

**2 న్యాయపర అంశాలు.. 2 వేర్వేరు కేసులు**

నాగేందర్‌పై ఇటీవల వచ్చిన అనర్హత తీర్పు, విజయారెడ్డి దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్ వేర్వేరు న్యాయ ప్రక్రియలు. పార్టీ ఫిరాయింపుల నేపథ్యంలో నాగేందర్ ఎమ్మెల్యేగా కొనసాగడానికి అనర్హుడని ఓ కేసులో తేలింది. హైకోర్టు సెప్టెంబర్ 18న నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించగా, సుప్రీంకోర్టులోనూ ఆయనకు ఉపశమనం లభించలేదు. అనంతరం ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్లు శాసనసభ కార్యదర్శి సెప్టెంబర్ 26న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు.

దీంతో ఉపఎన్నికకు మార్గం సుగమమైందని అంతా భావించారు. ఈ నేపథ్యంలో తాజా పిటిషన్‌తో ఉప ఎన్నికపై సందిగ్ధత ఏర్పడింది.

# వనస్థలిపురంలో సీఎంఆర్ షాపింగ్ మాల్ 45వ బ్రాంచ్ ఘనంగా ప్రారంభం

ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన సినీనటి మీనాక్షి చౌదరి..

నాలుగు రాష్ట్రాల్లో విస్తరించిన సీఎంఆర్ ప్రస్థానం

40 ఏళ్లుగా కస్టమర్ల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్న సీఎంఆర్..

ప్రారంభోత్సవంలో ప్రముఖుల సందడి




**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 01(ప్రజాజ్యోతి):** వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలు, ఆభరణాలను అందిస్తూ 4 దశాబ్దాలుగా కస్టమర్ల నమ్మకాన్ని చూరగొంటూ,4 రాష్ట్రాల్లో విస్తరించిన సీఎంఆర్ షాపింగ్ మాల్ తన 45వ బ్రాంచ్‌ను గురువారం వనస్థలిపురంలో ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీనటి మీనాక్షి చౌదరి ముఖ్య అతిథిగా హాజరై, సిఎంఆర్ గ్రూప్ చైర్మన్ శ్రీ మావూరి వెంకటరమణ, డైరెక్టర్ శ్రీ మావూరి బాలాజీ,మాజీ కౌన్సిలర్ యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు సభ్యురాలు పి ఈశ్వరమ్మ యాదవ్, షోరూమ్ యజమాని పి కృష్ణ యాదవ్,యువ నాయకులు సురేష్ యాదవ్ లతో కలిసి నూతన షాపింగ్ మాల్‌ను ఘనంగా ప్రారంభించారు.

# పట్టభద్రుల చేతిలో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదు!



జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 1 ప్రజాజ్యోతి:** రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల చేతిలో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. యువత , నిరుద్యోగులు , ఉద్యోగులు , విద్యార్థులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి పట్టభద్రులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన మొదటి యేడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పట్టుమని పదివేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ ను అసెంబ్లీలో ప్రకటించి కూడా అమలు చేయలేదని విమర్శించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను దళారుల చేతిలో మోసపోవద్దు

తలకొండపల్లిలో అవసరమైన రైతులందరికీ సబ్సిడీ ద్వారా స్ప్రింక్లర్లు అందజేస్తాం



# పీర్జాదిగూడలో షాపింగ్ సందడి..

**రష్మి గౌతమ్‌తో మాంగళ్య ఎగ్జిబిషన్ ప్రారంభం**

**పళని కన్వెన్షన్‌లో మెగా షాపింగ్ జాతర..18 రోజుల పాటు సందడి**

**ఒకేచోట వేలాది ఉత్పత్తులు..మాంగళ్య ఎగ్జిబిషన్‌కు ఘన శ్రీకారం**

**రష్మి గౌతమ్ రాకతో కళకళలాడిన మాంగళ్య షాపింగ్ ఎగ్జిబిషన్**





**మేడిపల్లి,అక్టోబర్01(ప్రజా జ్యోతి ) :** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్‌లో ఉన్న పళని కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన మాంగళ్య షాపింగ్ మాల్ మెగా ఎగ్జిబిషన్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ సినీ నటి,టెలివిజన్ వ్యాఖ్యాత రష్మి గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులు నమశివాయతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆమె వివిధ స్టాల్స్‌ను సందర్శించి అక్కడ ప్రదర్శనకు ఉంచిన ఉత్పత్తులను పరిశీలించారు.ఈ సందర్భంగా రష్మి గౌతమ్ మాట్లాడుతూ నగర ప్రజలకు ఒకే వేదికపై నాణ్యమైన ఉత్పత్తులను అందుబాటు ధరల్లో అందించే ఇలాంటి ఎగ్జిబిషన్‌లు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఎగ్జిబిషన్‌లో మహిళలు,యువత, పిల్లలు,కుటుంబ సభ్యుల అవసరాలకు అనుగుణంగా వివిధ రకాల వస్త్రాలు,డిజైనర్ చీరలు, రెడీమేడ్ దుస్తులు తదితర విభాగాలకు చెందిన వందలాది స్టాల్స్ ఏర్పాటు చేశారు.ప్రత్యేక తగ్గింపు ధరలు,పండుగ ఆఫర్లు,
ఆకర్షణీయమైన కొనుగోలు పథకాలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి.నిర్వాహకులు మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్‌ను 18 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం నుంచి రాత్రి వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వ్యాపార సంస్థలు,ప్రముఖ బ్రాండ్లు తమ ఉత్పత్తులను ప్రదర్శనకు ఉంచినట్లు తెలిపారు.దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో ప్రజలకు మెరుగైన షాపింగ్ అనుభూతిని కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, అభిమానులు, వ్యాపారవేత్తలు,నిర్వాహకులు హాజరయ్యారు.రష్మీ గౌతమ్‌తో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఆసక్తి చూపగా ఎగ్జిబిషన్ ప్రాంగణం సందర్శకులతో కిక్కిరిసిపోయింది.

## మీ భూములు యాడికి పోవు.. సిద్దాపూర్ కు డంపింగ్ యార్డ్ రాదు

**జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్**

**పోలీసులు, మీడియా తీరుపై జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడి ఆగ్రహం**

**అధికారులను కాపలా కుక్కల్లా పోల్చిన ఎస్టీ కమిషన్ సభ్యుడు**

**మీడియాను నమ్మొద్దు.. సోషల్ మీడియాను నమ్ముకొండంటూ సలహా**

**రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి ఇదేం భాష.. ఇవేం బెదిరింపులు..?**



**కొత్తూరు అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండల పరిధిలోని సిద్దాపురం గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటును ఎట్టి పరిస్థితుల్లోనూ రానివ్వబోమని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ జాటోత్ హుస్సేన్ నాయక్ స్పష్టం చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం సిద్దాపూర్ ప్రాంతంలో స్థానికులు, గిరిజనులతో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ విధానాలతో పాటు అధికార యంత్రాంగం, మీడియా వ్యవహార శైలిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గొట్టాల మీడియా అమ్ముడుపోయింది.. సోషల్ మీడియానే ఆయుధం ప్రజల సమస్యలను ప్రధాన మీడియా చూపించడం లేదని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. “ప్రభుత్వాలు ఇచ్చే పైసలకు మీడియా దాసోహమైంది. అధికార పార్టీల పరువు పోతుందని ఇక్కడి ప్రజా ఆందోళనలను కవర్ చేయకుండా మైకులు, గొట్టాలు పట్టుకునే మీడియా మేనేజ్ అయిపోయింది” అని ఏకంగా మండిపడ్డారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్నారని, ఇలాంటి ప్రధాన స్రవంతి మీడియా కంటే ప్రతి ఒక్కరి చేతుల్లో ఉన్న సోషల్ మీడియానే ఎంతో బలమైనదని, దమ్మున్న మీడియా అని పేర్కొన్నారు.

**పోలీసులకు, అధికారులకు హెచ్చరిక..**

కాపలా కుక్కల్లా ప్రవర్తించొద్దు
పోలీసుల, ఇతర అధికారుల తీరుపై జాటోత్ హుస్సేన్ నాయక్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. “మీడియా కవరేజ్ చేయకుండా అడ్డుకోవడమే పోలీసుల పనా?” అని ప్రశ్నించారు. “ప్రజల భూములను కాపాడాల్సిన నాయకులు, అధికారులు తోడేళ్లలా, గజదొంగల్లా మారి దోచుకుంటుంటే పోలీసులు వారికి కొమ్ముకాస్తున్నారు. మా గిరిజన, పేద బిడ్డలను బెదిరిస్తే, దౌర్జన్యాలు చేస్తే తాట తీస్తాం అంటూ హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ పనుల కోసం పోలీసులు, అధికారులు ఇక్కడికి వస్తే కాళ్లు విరగ్గొట్టండి, తర్వాత విషయం నేను ఢిల్లీ నుంచి చూసుకుంటా” అని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తమది రాజ్యాంగబద్ధమైన జాతీయ కమిషన్ కోర్టు అని, ఇక్కడి పోలీసు ఉన్నతాధికారులను, రెవెన్యూ అధికారులను ప్రతి నెలా రెండుసార్లు ఢిల్లీ కోర్టుకు రప్పించి బోనులో నిలబెడతామని హెచ్చరించారు.

**పేదల కడుపు కొట్టే కుట్రలు సాగనివ్వం**

గతంలో జవహర్‌నగర్‌లో డంపింగ్ యార్డ్ పెట్టి 50 కిలోమీటర్ల మేర భూగర్భ జలాలు కలుషితం చేశారని, ఇప్పుడు సిద్దాపురంలో కూడా అలాంటి పరిస్థితి తెచ్చి వేలాది ఎకరాల విలువైన భూములను దక్కించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. హైడ్రా, 22ఏ నిబంధనలు, టీడీఆర్ (టిడిఆర్) పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారులను, సామాన్యులను ఓ ఖమ్మం దొంగ పీల్చి పిప్పి చేస్తున్నారని విమర్శించారు. ఈ అక్రమాలపై జీవో రద్దయ్యే వరకు పోరాడాలని, బాధితులు ఎవరైనా ఆన్‌లైన్‌లో కమిషన్ పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ వ్యవహారంపై స్థానిక ఎమ్మెల్యేకు మనస్సాక్షి అనేది ఉండాలని, మాజీ ఎమ్మెల్యే ని సైతం ఉద్దేశించి ఆయన అధికార ప్రతిపక్ష పార్టీలను బాధ్యులను చేసే ప్రయత్నం చేశారు.

రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి ఇదేం భాష.. ఇవేం బెదిరింపులు..?

పోలీసులు, మీడియాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ పై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రాజ్యాంగ బద్ధమైన జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యుడి హోదాలో ఉండి, ప్రజా సమస్యలపై మాట్లాడే వేదికను తోటి రాజ్యాంగ వ్యవస్థలు, అధికారులు, మీడియాపై విద్వేషం చిమ్మేందుకు వాడుకోవడంపై సర్వత్రా విస్మయం, ఆగ్రహం వ్యక్తమవుతోంది. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దాపురంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ వ్యతిరేక సభలో పాల్గొన్న సదరు సభ్యుడు, హద్దులు దాటి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యవాదులను దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి.

‘మీడియా అమ్ముడుపోయింది’ అంటూ నిరాధార ఆరోపణలు

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన పత్రికా రంగాన్ని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని మీడియా వర్గాలు మండిపడుతున్నాయి. ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తెచ్చే విలేకరులను, చానళ్లను కించపరుస్తూ.. “మీడియా అమ్ముడుపోయింది, గొట్టాల మీడియా వాళ్లకు పైసలు ముట్టజెప్పారు, ప్రభుత్వాలకు దాసోహం చేస్తోంది” అంటూ నిరాధార ఆరోపణలు చేయడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతోంది. ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం ప్రజల పక్షాన నిలబడే మీడియాపై రాజకీయ ప్రయోజనాల కోసం ఇలా బురదజల్లడం ఎంతవరకు సమంజసమని విలేకరుల సంఘాలు నిలదీస్తున్నాయి. సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ పై మొదటి నుండి మీడియా అన్నిస్థాయిలో వార్తలను వెలువరించింది. మీడియా సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసేలా అసత్య ప్రచారాలు చేయడం ఆయన స్థాయికి తగదని హితవు పలికాయి.

**‘కాళ్లు విరగ్గొట్టండి’ అనడం శాంతిభద్రతలకు విఘాతం కాదా?**

బాధ్యతాయుతమైన న్యాయాధికారాలు కలిగిన హోదాలో ఉండి, శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులను, విధుల్లో ఉండే రెవెన్యూ అధికారులను బహిరంగంగా బెదిరించడం తీవ్ర చర్చనీయాంశమైంది. “డంపింగ్ యార్డ్ పనులకు పోలీసులు, అధికారులు ఎవరైనా వస్తే కాళ్లు విరగ్గొట్టండి, తర్వాత నేను చూసుకుంటా” అంటూ ప్రజలను చట్టాన్ని చేతుల్లోకి తీసుకోమని రెచ్చగొట్టడం ఏ రాజ్యాంగ స్ఫూర్తి అని అధికారులు ప్రశ్నిస్తున్నారు. అధికారులను ‘కాపలా కుక్కలు’ అంటూ సంబోధించడం, శాంతియుతంగా విధులు నిర్వర్తించే యంత్రాంగంపై భౌతిక దాడులను ప్రోత్సహించేలా మాట్లాడటం ఒక కమిషన్ సభ్యుడికి శోభనిస్తుందా అని నిలదీస్తున్నారు.

**వ్యవస్థలను అవమానించడమేనా ప్రజాసేవ?**

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి రాజ్యాంగం కల్పించిన ఎన్నో న్యాయపరమైన మార్గాలు, విచారణాధికారాలు కమిషన్‌కు ఉన్నాయి. వాటిని ఉపయోగించి బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి.. బహిరంగ సభల్లో అధికారులను బదిలీల పేరిట భయభ్రాంతులకు గురిచేయడం, మీడియాను దూషించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా మాట్లాడటం ఎంతమాత్రం సమర్థనీయం కాదని విద్యావంతులు, ప్రజాసంఘాల నేతలు పేర్కొంటున్నారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ పేరుతో వ్యవస్థలను నిర్వీర్యం చేసేలా మాట్లాడిన సదరు సభ్యుడు తన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఆర్డీఓ సరిత, కొత్తూరు ఎంఆర్వో,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీజేపీ నాయకులు శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య, సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట నాయకులు ఎమ్మె సత్యనారాయణ, రాంబల్ నాయక్,మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ ఎంపిటిసి దేవేందర్ యాదవ్,మిట్టు నాయక్,పినపాక ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి,బాలయ్య,శేఖర్ రెడ్డి,ప్రభాకర్,సిద్దాపూర్ సర్పంచు బస్సు నాయక్,వైఎం తండా సర్పంచ్ గోవింద్ నాయక్,పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్,ఇముల నర్వ సర్పంచ్ లలిత గోపాల్ నాయక్, మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు,ఉప సర్పంచ్ సిరాజ్,రంజిత,రాజేంద్ర రెడ్డి, కడాల శ్రీశైలం,ప్రేమ్ నాయక్, ప్రభాకర్ రెడ్డి,బత్య నాయక్,నగేష్ నాయక్,రవి నాయక్,తదితర పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రహదారి విస్తరణ పనులు ప్రారంభించకపోతే జాతీయ రహదారిని దిగ్బంధిస్తాం

**జాతీయ రహదారి విస్తరణ పనుల్లో నిర్లక్ష్యం తగదు**

**అధికారుల నిర్లక్ష్యం వల్ల రోజు రోడ్డు ప్రమాదాలు**

**అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది మృతి**

**శంషాబాద్ మండల మాజీ ఎంపిపిలు చెక్కల ఎల్లయ్య, మురళీధర్ రెడ్డి**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)** రహదారి విస్తరణ పనులు ప్రారంభించకపోతే జాతీయ రహదారిని దిగ్బంధిస్తాం అని శంషాబాద్ మండల మాజీ ఎంపిపిలు చెక్కల ఎల్లయ్య, మురళీధర్ రెడ్డి హెచ్చరించారు. గురువారం శంషాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ శంషాబాద్ నుండి కొత్తూరు వరకు జాతీయ రహదారి పనుల విస్తరణలో భాగంగా పనులు చేపట్టారు. కాని గత ఆరు నెలలుగా ఎక్కడ పనులు అక్రమ నిలిచిపోవడంతో రోజు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. అధికారులు నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని అన్నారు. పైవే అధికారులను అడిగితే తమకు సంబంధం లేదనే విధంగా పట్టించుకోవడం లేదన్నారు. ఈ రోడ్డు ప్రమాదాలకు నేషనల్ అధికారులు బాధ్యత వహించాలన్నారు. ఇప్పటికైనా పది రోజుల్లో రోడ్డు విస్తరణలో పనులు జరగకపోతే జాతీయ రహదారిని దిబ్బందిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ రావు, శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీలు మురళీధర్ రెడ్డి, చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, నాయకులు దీప మల్లేష్,బుర్కుంట సతీష్,జయసింహా, చెక్కల చంద్రశేఖర్, గౌస్ పాష, రాహుల్, బుచ్చిరెడ్డి,ప్రసాద్ గౌడ్,
రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సూరారం డివిజన్‌లో రూ.80 లక్షలతో నూతన రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి )** సూరారం డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ నగర్‌లో బస్తీ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. ఎమ్మెల్యే కేపీ వివేకానంద సౌజన్యంతో, జీహెచ్ఎంసీ పాలకమండలి ద్వారా గతంలో విడుదలైన కార్పొరేటర్ డెవలప్‌మెంట్ ఫండ్‌లో భాగంగా శ్రీరామ్ నగర్ మరియు కృష్ణానగర్ ప్రాంతాల్లో రూ.80 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన రోడ్ల నిర్మాణ పనులకు మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ , డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ, గత పాలకమండలి పదవీకాలం పూర్తయిన సందర్భంగా అన్ని డివిజన్ల అభివృద్ధి కోసం కార్పొరేటర్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద విడుదలైన నిధులతో పలు అభివృద్ధి పనులు ఇప్పటికీ కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ఈ నిధులను వినియోగిస్తున్నామని పేర్కొన్నారు.డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సూరారం డివిజన్‌లో అభివృద్ధి పనులకు సంబంధించి కొత్తగా ఒక్క పని కూడా ప్రతిపాదించలేదని విమర్శించారు. గత పాలకమండలి హయాంలో మంజూరైన నిధులతోనే ప్రస్తుతం పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. ప్రజలకు అవసరమైన నాణ్యమైన రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, సూరారం డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి కృష్ణ నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బషీరుద్దీన్, మాజీ అధ్యక్షులు శివగుప్త, సుమలత,మురళీధర్, సంధ్య,సునీల్ మరియు కాలనీ ప్రజలు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నిన్నటి తరం అందించిన విలువలే... నేటి సమాజానికి బలమైన పునాది : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్




**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి )** ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని 132 – జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో నిర్వహించిన వయోవృద్ధుల దినోత్సవానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నిన్నటి తరం అందించిన విలువలే, నేటి సమాజానికి బలమైన పునాదని అన్నారు.అనంతరం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వయోవృద్ధులకు బహుమతులతో పాటు భారత రాజ్యాంగం, చైతన్య భగవద్గీత పుస్తకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నర్సింహా రెడ్డి, పెద్ది మల్లేశం, గోపాల కృష్ణ ఆర్య, నరహరి, మురళీ గౌడ్, లక్ష్మణా చారి, ఎం.నాగేష్, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, సమ్మయ్య నేత, ఆటో బలరాం, కాలే గణేష్, కుంట వేణు, బాల మల్లేష్, రాజు యాదవ్, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి, ఇందిరా రెడ్డి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## అల్మాస్ కుంటపై హైడ్రా దృష్టి సారించాలి

**కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేసిన వజ్రేష్ యాదవ్**




**మేడిపల్లి,అక్టోబర్01(ప్రజా జ్యోతి) :** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్‌లో పరిదిలోని హల్మాస్ కుంట అభివృద్ధి,పరిరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హైడ్రా కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ అల్మాస్ కుంట చెరువు స్థానిక ప్రజలకు కీలక జలవనరుగా ఉందన్నారు.చెరువును అభివృద్ధి చేయడంతో పాటు పరిసర ప్రాంతాలను సుందరీకరించి,కాలుష్యాన్ని నివారించే చర్యలు చేపట్టాలని కోరారు.అలాగే చెరువులో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని సూచించారు.చెరువు పరిధిలో ఆక్రమణలు, మురుగునీటి సమస్యలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి పరిష్కరించాలని, చెరువును సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని హైడ్రా అధికారులను కోరారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అల్మాస్ కుంట చెరువు అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి, పుల్లకండ్ల జంగా రెడ్డి,పుల్లకండ్ల వెంకట్ రెడ్డి,పుల్లకండ్ల రాజి రెడ్డి,సింగిరెడ్డి రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను దళారుల చేతిలో మోసపోవద్దు

తలకొండపల్లిలో అవసరమైన రైతులందరికీ సబ్సిడీ ద్వారా స్ప్రింక్లర్లు అందజేస్తాం

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి





**తలకొండపల్లి,అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి)** రైతులందరూ ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ గట్ల కేశవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ..రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని అన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతుల పండించిన సన్న ధాన్యానికి ప్రోత్సాహంగా క్వింటాలకు రూ 500 ల బోనస్ ను ప్రకటించడం జరిగిందన్నారు.తేమ శాతం 17 శాతం లోపు ఉండేలా చూసుకోవాలని రైతులకు తెలిపారు.ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్యాక్స్ ద్వారా రైతులకు అన్ని విధాలా అండగా ఉంటామని పేర్కొన్నారు.రైతులు కమర్షియల్ పంటలు అయిల్ ఫామ్,మల్బరీతో పాటు పండ్లతోటలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన కోరారు.ప్రభుత్వం అన్ని విధాలుగా రైతుల సంక్షేమం కోసం పాటుపడుతుందని ఆయన కొనియాడారు. తలకొండపల్లిలోని రైతులకు కావలసిన డ్రిప్పు,స్ప్రింక్లర్లు అందజేయుటకు సిద్ధంగా ఉన్నామని వీటిపై గ్రామాల్లోని రైతులందరికీ పార్టీలకు అతీతంగా సర్పంచులు,నాయకులు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు.రైతులకు సంబంధించిన వృధాగా ఉన్న పొలాలలో సోలార్ ఏర్పాటు చేసుకొని లాభాలు పొందవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ యాట గీతా నరసింహ,పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,సర్పంచ్లు కటికెల శేకర్ యాదవ్,శ్రీను నాయక్,అవురుచింతల రమేష్,డిసిసి ప్రధాన కార్యదర్శి డి.రఘురాములు,డిసిసి ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,మాజీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్లు అంజయ్య గుప్తా,శ్యాంసుందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,అజీమ్ మరీయు పిఏసిఎస్ డైరెక్టర్లు యాదమ్మ,పాలకవర్గం సభ్యులు,కాంగ్రెస్ నాయకులు భగవాన్ రెడ్డి,రమేష్ యాదవ్,జుట్టు తిరుపతి,రేణు రెడ్డి,శ్రీశైలం,విష్ణు,బిచ్యా నాయక్,మల్లేష్ యాదవ్,నరసింహ, సురేష్,వార్డు సభ్యులు వెంకటేష్,బోల్ల యాదగిరి,గణేష్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువగా ప్రత్యేక ఎగ్జిబిషన్లు,

నూతన వస్త్ర కలెక్షన్లు, ప్రత్యేక ఆఫర్లు అందుబాటులోకి

మాంగల్య షాపింగ్ మాల్ యాజమాన్యాశీ అభినందనీయశీ నటి యాంకర్ రశ్మి గౌతం





**ఉప్పల్,అక్టోబర్ 01, ప్రజాజ్యోతి** : మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడలోని పలని కన్వెన్షన్ హాల్లో మాంగళ్య షాపింగ్ మాల్ యాజమాన్యం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎగ్జిబిషన్ అండ్ సేల్‌ను గురువారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా నటి యాంకర్ రశ్మి గౌతం మాట్లాడుతూ ఒకే చోట షాపింగ్ మాల్ ఏర్పాటు చేయడంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఎగ్జిబిషన్లు నిర్వహించడం ద్వారా ఎక్కువ మంది వినియోగదారులకు చేరువయ్యే అవకాశం ఉంటుంది అనిఅన్నారు మహిళలు,పురుషులు చిన్నారుల కోసం వివిధ రకాల నూతన వస్త్ర కలెక్షన్ల ను ఒకే వేదికపై అందుబాటులో ఉంచడం సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. రూ.99 నుంచే చీరలు అందుబాటు లో ఉండటం ప్రత్యేక ఆకర్షణగా ఉందని ఆమె తెలిపారు. కుటుంబ సమేతంగా వచ్చి తమకు నచ్చిన వస్త్రాలను ఎంపిక చేసుకునే అవకాశం ఉండటంతో ఎగ్జిబిషన్‌కు మంచి స్పందన లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మాంగళ్య షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో ఏఎస్ రావునగర్‌లో తొలిసారిగా ఎగ్జిబిషన్ ప్రారంభించి, ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో ఇలాంటి ఎగ్జిబిషన్లు నిర్వహించుకుంటే ప్రజలకు అందుబాటులో ఉంటుంది. నూతన కలెక్షన్లతోపాటు ప్రత్యేక ఆఫర్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని రశ్మి గౌతమ్ పేర్కొన్నారు. ఈ ఆఫర్లు అక్టోబర్ 1 నుంచి 18వ తేదీ వరకు, ఎగ్జిబిషన్ కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# వరల్డ్ స్కేట్ గేమ్స్‌కు తెలంగాణ నుంచి ఆరుగురు!

అక్టోబర్ 2 నుంచి పరాగ్వేలో అంతర్జాతీయ పోటీలు

భారత జట్టుకు ఎంపికైన స్కేటర్లకు ఘన సన్మానం




**కుత్బుల్లాపూర్ అక్టోబర్1( ప్రజా జ్యోతి)** తెలంగాణ క్రీడాకారులు మరోసారి అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకునేందుకు సిద్ధమయ్యారు. ప్రతిష్ఠాత్మక వరల్డ్ స్కేట్ గేమ్స్--2026 పోటీలకు రాష్ట్రానికి చెందిన ఆరుగురు క్రీడాకారులు భారత జట్టుకు ఎంపికయ్యారు. అక్టోబర్ 2 నుంచి 18 వరకు పరాగ్వే దేశంలోని అసున్సియోన్‌లో జరగనున్న ఈ పోటీల్లో భారతదేశం తరఫున వివిధ విభాగాల్లో వీరు బరిలోకి దిగనున్నారు. భారత జట్టుకు ఎంపికైన వారిలో కొడుగంటి భరత్ చంద్ర సీనియర్ మెన్స్ ఇన్‌లైన్ హాకీ విభాగంలో చోటు దక్కించుకున్నారు. జూనియర్ బాయ్స్ ఇన్‌లైన్ హాకీ విభాగంలో భూషణబోయిన రోహిత్ రాజ్, కొడుగంటి శరత్ చంద్ర ఎంపికయ్యారు. జూనియర్ గర్ల్స్ గోలీ విభాగంలో రతిక్రింద కావ్యశ్రీ, జూనియర్ గర్ల్స్ ఇన్‌లైన్ హాకీ విభాగంలో కల వర్షిత స్థానం సంపాదించారు. ఇన్‌లైన్ స్పీడ్ స్కేటింగ్ విభాగంలో ఎం. చరిత భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన ఈ ఆరుగురు క్రీడాకారులను తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. నిర్వాహకులు వారికి శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి అభినందనలు తెలిపారు. క్రీడాకారులు సాధించిన విజయాలను ప్రశంసిస్తూ వారి భవిష్యత్ ప్రస్థానానికి శుభాకాంక్షలు తెలియజేశారు. పరాగ్వేలోని అసున్సియోన్‌లో అక్టోబర్ 2 నుంచి 18 వరకు జరిగే వరల్డ్ స్కేట్ గేమ్స్‌లో తెలంగాణ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే ఈ పోటీల్లో పతకాలు సాధించి భారతదేశానికి కీర్తిప్రతిష్ఠలు తీసుకురావాలని కోరారు. తెలంగాణ నుంచి ఆరుగురు క్రీడాకారులు భారత జట్టుకు ఎంపిక కావడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొంటూ వారికి హృదయపూర్వక అభినందనలు, ఆల్ ది బెస్ట్ తెలిపారు.

# బాలాజీనగర్‌లో డ్రైనేజీ సమస్యపై రఫీక్ దృష్టి

బస్తీ బాటలో ప్రజల సమస్యలపై తక్షణ స్పందన



**ఉప్పల్ అక్టోబర్ 01, ప్రజాజ్యోతి** :బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా రామంతపూర్ బాలాజీనగర్‌లోని స్ట్రీట్ నంబర్--5లో రోడ్డు, డ్రైనేజీ సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్ పరిశీలించారు. స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను రఫీక్ దృష్టికి తీసుకురాగా, సమస్య తీవ్రతను ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఏ ఈ శ్వేత శ్రీతో కలిసి సమస్యపై వివరాలు తెలుసుకున్న రఫీక్, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అనంతరం సమస్యను ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన పరమేశ్వర్ రెడ్డి స్థానిక అధికారులకు సమస్య పరిష్కరించాలని తెలపడం జరిగింది, స్థానిక అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారాని కి అవసరమైన చర్యలు వేగవంతం చేస్తామని, అతి త్వరలో శాశ్వత పరిష్కారం కల్పించేందుకు కృషి చేస్తానని రఫీక్ తెలిపారు.ప్రజల సమస్య లే ప్రాధాన్యం... పరిష్కారం వచ్చే వరకు పోరాటమే లక్ష్యం అంటూ రఫీక్ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, శివకుమార్ రాజు,అంజి, నాగరాజు, అలీమ్, జానీ, అశోక్ గంగాపుత్ర, రాజ్‌కుమార్ ఎండి షకీల్, ఎండి మతీన్, శివ, సాధన్, శ్రీధర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మైసిరెడ్డిపల్లి రోడ్డు సమస్య పరిష్కారానికి నిధులు కేటాయించాలని ఎంపీకి వినతి

నిధులు విడుదల చేస్తానన్న ఎంపీ ఈటల రాజేందర్



**మేడ్చల్ అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** మైసిరెడ్డిపల్లి దుర్గమ్మ ఆలయం నుంచి డబిల్‌పూర్ వరకు రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ డబిల్‌పూర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రోడ్డు పరిస్థితిని ఎంపీకి వివరించి, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ రోడ్డు అభివృద్ధికి అవసరమైన నిధులను వెంటనే విడుదల చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.కార్యక్రమంలో పేయాల చంద్రశేఖర్, దాత సంతోష్, పేయాల సుధాకర్, నల్లవెల్లి భిక్షపతి, బండారు నరసింహ, డబిల్‌పూర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణ పనులు ప్రారంభించకపోతే జాతీయ రహదారిని దిగ్బంధిస్తాం

జాతీయ రహదారి విస్తరణ పనుల్లో నిర్లక్ష్యం తగదు

అధికారుల నిర్లక్ష్యం వల్ల రోజు రోడ్డు ప్రమాదాలు

అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది మృతి

శంషాబాద్ మండల మాజీ ఎంపిపిలు చెక్కల ఎల్లయ్య, మురళీధర్ రెడ్డి



**రాజేంద్రనగర్, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)** రహదారి విస్తరణ పనులు ప్రారంభించకపోతే జాతీయ రహదారిని దిగ్బంధిస్తాం అని శంషాబాద్ మండల మాజీ ఎంపిపిలు చెక్కల ఎల్లయ్య, మురళీధర్ రెడ్డి హెచ్చరించారు. గురువారం శంషాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ శంషాబాద్ నుండి కొత్తూరు వరకు జాతీయ రహదారి పనుల విస్తరణలో భాగంగా పనులు చేపట్టారు. కాని గత ఆరు నెలలుగా ఎక్కడ పనులు అక్రమ నిలిచిపోవడంతో రోజు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. అధికారులు నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని అన్నారు. పైవే అధికారులను అడిగితే తమకు సంబంధం లేదనే విధంగా పట్టించుకోవడం లేదన్నారు. ఈ రోడ్డు ప్రమాదాలకు నేషనల్ అధికారులు బాధ్యత వహించాలన్నారు. ఇప్పటికైనా పది రోజుల్లో రోడ్డు విస్తరణలో పనులు జరగకపోతే జాతీయ రహదారిని దిబ్బందిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ రావు, శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీలు మురళీధర్ రెడ్డి, చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, నాయకులు దీప మల్లేష్,బుర్కుంట సతీష్,జయసింహ, చెక్కల చంద్రశేఖర్, గౌస్ పాష, రాహుల్, బుచ్చిరెడ్డి,ప్రసాద్ గౌడ్,
రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి )**కూన కృష్ణ మహాలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్ వేకువజామున కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు..

# పట్టభద్రుల చేతిలో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదు!

## జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 1 ప్రజాజ్యోతి:** రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల చేతిలో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. యువత , నిరుద్యోగులు , ఉద్యోగులు , విద్యార్థులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి పట్టభద్రులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన మొదటి యేడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పట్టుమని పదివేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ ను అసెంబ్లీలో ప్రకటించి కూడా అమలు చేయలేదని విమర్శించారు. నెలకు నాలుగు వేల నిరుద్యోగ భృతి హామీని కూడా కాంగ్రెస్ గాలికి వదిలేసిందని అన్నారు. తెలంగాణలో ఉద్యోగాల నోటిఫికేషన్లు వద్దని నిరుద్యోగులు ధర్నాలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రకటించి నిరుద్యోగులను అవమానించారని ఆయన మండిపడ్డారు. అధికారంలోకి రాగానే మెగా డిఎస్సీ ఇస్తామని చెప్పి గద్దెనెక్కి మోసం చేశారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ఆరు డిఎలను పెండింగులో పెట్టారని చెప్పారు. పీఆర్సీ , ఓపీఎస్ , సిహెచ్ఎస్ లు ఎండమావిగా మారాయని విమర్శించారు. విద్యార్థులకు తొమ్మిది వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టి అవస్థలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వీటన్నింటిపై పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ ముందుంటుందని చెప్పారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి , రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి , దండెం రాంరెడ్డి , మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి , మాజీ ఎంపిపిలు కృపేష్ , నర్మద , మండల పార్టీ అధ్యక్షులు బుగ్గరాములు , కిషన్ గౌడ్ , రమేష్ గౌడ్ , చీరాల రమేష్ , మున్సిపల్ అధ్యక్షులు కొప్పు జంగయ్య , అల్వాల్ వెంకట్ రెడ్డి , కళ్యాణ్ నాయక్ , బలరాం , సీనియర్ నాయకులు బూడిద రాంరెడ్డి , కందాడి లక్ష్మారెడ్డి , చిన్నయ్య , రాజు , జగదీష్ , అంజిరెడ్డి , రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఓబీసీ మోర్చా నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి మహేష్



**తలకొండపల్లి,అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి)** భారతీయ జనతా పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా తలకొండపల్లి మండలంలోని వెంకట్రావుపేట గ్రామ సర్పంచ్ ఇమ్మడి మహేష్ నియమితులయ్యారు.ఈ మేరకు గురువారం బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది.గత కొన్నేళ్లుగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ,వెంకట్రావుపేట సర్పంచ్ గా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న మహేష్ సేవలను గుర్తించి పార్టీ ఈ బాధ్యతను అప్పగించిదని వారు పేర్కొన్నారు.ఓబీసీ సామాజిక వర్గం నుండి వచ్చిన మహేష్ కు మంచి పట్టు ఉండటంతో జిల్లా వ్యాప్తంగా మోర్చాను బలోపేతం చేసేందుకు ఈ నియామకం ఉపయోగపడుతుందని పార్టీ భావిస్తోంది.ఈ సందర్భంగా ఇమ్మడి మహేష్ మాట్లాడుతూ..నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర పార్టీ నాయకత్వానికి,తల్లోజు ఆచారికి,జిల్లా అధ్యక్షులు జెట్టి వెంకటేష్‌కి,ఓబీసీ మోర్చా రాష్ట్ర,జిల్లా నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ పదవిని ఒక హోదాగా కాకుండా ఓబీసీ సమాజానికి,పార్టీకి సేవ చేసే గొప్ప అవకాశంగా భావిస్తున్నానన్నారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి,సీనియర్ నాయకుల మార్గదర్శకత్వంలో,కార్యకర్తల సహకారంతో ఓబీసీ మోర్చాను గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు మరింత బలోపేతం చేసేందుకు అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.మహేష్ నియామకం పట్ల జిల్లా బీజేపీ నాయకులు,కార్యకర్తలు,వెంకట్రావుపేట గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

## బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి

## శంషాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సన్నాక సమావేశం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 అక్టోబర్ (ప్రజా జ్యోతి)** పట్టభద్రుల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు.రాబోయే పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి గురువారం శంషాబాద్ లోని రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ పూర్తయిన ప్రతి ఒక్కరిని కలిసి ఓటు నమోదు చేయించాలన్నారు. గతంలో గ్రాడ్యుయేషన్ ఎన్నికల్లో ఓటు వేసిన వారిని సైతం ఇప్పుడు మళ్లీ ఓటర్ జాబితాలో నమోదు చేయించాలన్నారు. పట్టభద్రుల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలన్నారు. పట్టభద్రుదులా ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలిస్తే మిగతా ఎన్నికల్లో సునాశయంగా గెలుపొంది అవకాశ ముంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ రావు, శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీలు మురళీధర్ రెడ్డి, చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, నాయకులు దీప మల్లేష్,బుర్కుంట సతీష్,జయసింహ, చెక్కల చంద్రశేఖర్, గౌస్ పాష, రాహుల్, బుచ్చిరెడ్డి,ప్రసాద్ గౌడ్, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో భారీ బహిరంగ సభ లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్




**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి )** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సుమారు రూ.350 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి , రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు ఘన సత్కారం

## ముఖ్యఅతిథిగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



**ఉప్పల్,అక్టోబర్ 01, ప్రజా జ్యోతి :** సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా రామంతపూర్ నెహ్రూ నగర్ కమిటీ హాల్‌లో అంగన్వాడీ టీచర్లకు ఘన సత్కారం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రామంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,ప్రజాసేవకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, సుదీర్ఘకాలంగా ప్రజల కోసం పనిచేస్తున్నారని అన్నారు. మానవ సేవే మాధవ సేవ అనే భావనతో సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ, దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా మోదీ సేవలను ఆయన కొనియాడారు.అంగన్వాడీ టీచర్లు చిన్నారుల సంరక్షణ, పోషణ, ప్రాథమిక విద్యతో పాటు మహిళలు, పిల్లల సంక్షేమానికి అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని ప్రభాకర్ పేర్కొన్నారు. వారి సేవలను గుర్తించి సత్కరించడం అభినందనీయమని అన్నారు.బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ, అంగన్వాడీ టీచర్లు సమాజానికి అందిస్తున్న సేవలను ఎవరూ మరువలేరని అన్నారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యాభివృద్ధిలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ టీచర్లకు ఎలాంటి సహాయం లేదా సమస్యలు ఉన్నా, వారి తరపున అండగా నిలిచి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు జగదీష్, కామేశ్వరరావు,తిండేరు హనుమంతరావు,దామోదర, వేముల తిరుపతయ్య, డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా, సంకూరి కుమారస్వామి, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పులికొండ నారాయణదాసు, కొంపల్లి ఉపేందర్, కల్మకల పండుగ సాయన్న లింగం, కందకట్ల దయాకర్ రెడ్డి,అల్లాడి నిరంజన్ గౌడ్, నాసు సతీష్, బురద దేవా, తమ్మాల రవి, బొడ్డుపల్లి ముత్యం, పూనమ్ భాయ్, మహిళా మోర్చా నాయకురాలు అంబటి భాగ్యలక్ష్మి, భోగాల అరుణ, వై. వీణ, శీలం సుధా, నాసు కీర్తి, సాదినేని గీత, సువర్ణ షిండే తదితరులు పాల్గొన్నారు.అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కేవలం 6 నెలల్లో లక్ష ట్రాక్టర్ల విక్రయాలు




**హైదరాబాద్ (ప్రజాజ్యోతి)** భారతదేశపు నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ తన 30వ వార్షికోత్సవ సంవత్సరంలో సరికొత్త చారిత్రాత్మక మైలురాయిని సాధించింది. 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు కేవలం ఆరు నెలల్లోనే 1 లక్షకు పైగా ట్రాక్టర్లను విక్రయించి సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఎనిమిదేళ్ల క్రితం ఏడాది మొత్తం సాధించిన విక్రయాల మైలురాయిని ఇప్పుడు కేవలం ఆరు నెలల్లోనే చేరుకోవడం ద్వారా కంపెనీ తన వృద్ధి వేగం, ఉత్పత్తి సామర్థ్యం, కార్యాచరణలో గణనీయమైన పురోగతిని చాటింది. ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ, “మన పురోగతికి నిజమైన గుర్తింపు మనమే మన రికార్డులను అధిగమించడం. అదే మా ‘ఖుద్ సే జీత్నే కా దమ్’ స్ఫూర్తి. ఇప్పటికే సాధించిన విజయాలతో సంతృప్తి చెందకుండా మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనే ధైర్యం, పట్టుదల, నిరంతర కృషి మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నాయి. ఏడాదికి 50,000 ట్రాక్టర్ల విక్రయాలను సాధించినప్పుడు, లక్ష ట్రాక్టర్ల విక్రయాలే మా తదుపరి లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు.

# ప్రయోగాలతోనే శాస్త్రం.. ప్రశ్నలతోనే విజ్ఞానం!

## బీఎస్సీ విద్యార్థులకు అగస్త్య ఫౌండేషన్ ప్రతినిధి హేమలత అవగాహన



**చేవెళ్ల, అక్టోబరు 01(ప్రజా జ్యోతి):**పుస్తకాల్లో చదివిన శాస్త్రాన్ని ప్రయోగాల్లో ఆచరణలో పెట్టినప్పుడే అసలైన విజ్ఞానం సొంతమవుతుందని అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ప్రతినిధి హేమలత అన్నారు. ప్రశ్నించడం, పరిశీలించడం, అన్వేషించడం ద్వారా శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కాంచనలత ఆధ్వర్యంలో బీఎస్సీ విద్యార్థులతో బుధవారం ఆమె ప్రత్యేకంగా సమావేశమై ప్రయోగాత్మక అభ్యాసంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హేమావతి మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠ్యపుస్తకాల్లోని అంశాలను కేవలం చదివి వదిలేయకుండా స్వయంగా ప్రయోగాలు చేసి నేర్చుకోవాలని హేమలత సూచించారు. అగస్త్య ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణ, ప్రయోగాత్మక అభ్యాస అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శాస్త్రంపై ఆసక్తి పెంచుకోవడంతో పాటు ప్రతి విషయాన్ని ‘ఎందుకు? ఎలా?’ అనే ప్రశ్నలతో పరిశీలించే అలవాటు చేసుకోవాలన్నారు. శిక్షణ పొందిన అనంతరం విద్యార్థులు పాఠశాలలను సందర్శించి చిన్నారులకు శాస్త్ర ప్రయోగాలను పరిచయం చేయాలని సూచించారు. పిల్లల్లో ప్రశ్నించే తత్వం, సృజనాత్మకత, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేలా వారిని ప్రోత్సహించాలని కోరారు. తాము నేర్చుకున్న విజ్ఞానాన్ని నలుగురికి పంచడం ద్వారా విద్యార్థులు ‘యువ శాస్త్ర దూతలు’గా ఎదగాలని ఆకాంక్షించారు. ‘చదువుకోవడం మాత్రమే కాదు.. నేర్చుకున్నదాన్ని పంచుతూ మరొకరిని నేర్చుకునేలా ప్రేరేపించడమే నిజమైన విద్య’ అనే సందేశం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శాస్త్రీయ పరిజ్ఞానాన్ని సమాజానికి చేరవేసే అవకాశం లభించడం విద్యార్థులకు ఉపయోగకరమని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలి

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

**తలకొండపల్లి,అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి గార్డెన్ లో గురువారం తలకొండపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చరణ్ చారి,చైర్మన్ కటికల సరిత ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు ఫ్రెషర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..విద్యార్థి జీవితం అనేది బంగారు లాంటిదని,ఈ దశలో పడిన పునాది భవిష్యత్ జీవితాన్ని నిర్ణయిస్తుందని అన్నారు.విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు.కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా,విద్యతో పాటు నైపుణ్యాలను,సాధారణ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు.పోటీ ప్రపంచంలో నిలబడాలంటే ఇంగ్లీష్,కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని,ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందని



అన్నారు.అనంతరం ఉన్నతి ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించాలని,వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించేందుకు అధ్యాపకులు కృషి చేయాలని కోరారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి,తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.కొత్త విద్యార్థులను సీనియర్లు ఘనంగా స్వాగతించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ యాట గీతా నరసింహ,సర్పంచ్లు కటికెల శేకర్ యాదవ్,శ్రీను నాయక్,అవురుచింతల



రమేష్,డిసిసి ప్రధాన కార్యదర్శి డి.రఘురాములు,డిసిసి ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,మాజీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్లు అంజయ్య గుప్తా,శ్యాంసుందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,అజీమ్ మరియు కళాశాల అడ్మిన్ డ్రైవ్ ఇన్చార్జ్ షణ్ముఖ రెడ్డి,కళాశాల లెక్చరర్లు కృష్ణకాంత్,సాయి రనిషా, యాదయ్య,విజయ్ కుమార్, వెంకన్న,సంతోష్,పరమేష్,ప్రమీల,ఉషారాణి,పద్మ మరియు కాంగ్రెస్ నాయకులు భగవాన్ రెడ్డి,రమేష్ యాదవ్,జుట్టు తిరుపతి,వార్డు సభ్యులు వెంకటేష్,బోల్ల యాదగిరి, గణేష్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా తిరుమణి రవి గౌడ్



**తలకొండపల్లి,అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి)** నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ గా తలకొండపల్లి మండలానికి చెందిన తిరుమణి రవి గౌడ్ నియమితులయ్యారు.ఈ మేరకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.తలకొండపల్లి మండలంలో గత ఆరు సంవత్సరాలుగా బీజేపీ మండల అధ్యక్షుడిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసినందుకు గాను ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర నాయకత్వం ఈ ఉన్నత బాధ్యతను అప్పగించినట్లు వారు పేర్కొన్నారు.రవి గౌడ్ నియామకం పట్ల మండల బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా తిరుమణి రవి గౌడ్ మాట్లాడుతూ..తనను నాగర్ కర్నూల్ జిల్లా ఓబీసీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ గా నియమించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారికి,నాగర్ కర్నూల్ జిల్లా పార్టీ నాయకులకు,ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకత్వానికి,జిల్లా అధ్యక్షులు జెట్టి వెంకటేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తన నియామకానికి సహకరించిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అప్పగించిన ఈ బాధ్యతను ఒక పదవిగా కాకుండా,ఓబీసీ సమాజానికి మరియు పార్టీకి సేవ చేసే గొప్ప అవకాశంగా భావిస్తున్నానని అన్నారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి,నాయకుల మార్గదర్శకత్వంలో,కార్యకర్తల సహకారంతో జిల్లాలో ఓబీసీ మోర్చాను మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.బీజేపీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఓబీసీల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నాయని,వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తానని అన్నారు.తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

# వనస్థలిపురంలో సీఎంఆర్ షాపింగ్ మాల్ 45వ బ్రాంచ్ ఘనంగా ప్రారంభం

**ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన సినీనటి మీనాక్షి చౌదరి..**

**నాలుగు రాష్ట్రాల్లో విస్తరించిన సీఎంఆర్ ప్రస్థానం**

**40 ఏళ్లుగా కస్టమర్ల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్న సీఎంఆర్.. ప్రారంభోత్సవంలో ప్రముఖుల సందడి**

**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 01(ప్రజాజ్యోతి):** వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలు, ఆభరణాలను అందిస్తూ 4 దశాబ్దాలుగా కస్టమర్ల నమ్మకాన్ని చూరగొంటూ,4 రాష్ట్రాల్లో విస్తరించిన సీఎంఆర్ షాపింగ్ మాల్ తన 45వ బ్రాంచ్‌ను గురువారం వనస్థలిపురంలో ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీనటి మీనాక్షి చౌదరి ముఖ్య అతిథిగా హాజరై, సిఎంఆర్ గ్రూప్ చైర్మన్ శ్రీ మావూరి వెంకటరమణ, డైరెక్టర్ శ్రీ మావూరి బాలాజీ,మాజీ కౌన్సిలర్ యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు సభ్యురాలు పి ఈశ్వరమ్మ యాదవ్, షోరూమ్ యజమాని పి కృష్ణ యాదవ్,యువ నాయకులు సురేష్ యాదవ్ లతో కలిసి నూతన షాపింగ్ మాల్‌ను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 40 సంవత్సరాలుగా వినియోగదారుల ఆదరణతో సీఎంఆర్ షాపింగ్ మాల్ అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ, నేడు 45వ బ్రాంచ్ స్థాయికి చేరుకోవడం అభినందనీయమన్నారు. కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలు, ఆభరణాలను అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం సంస్థ విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు, దసరా దీపావళి పండుగల వేళ ప్రత్యేకమైన ఆఫర్లతో కస్టమర్లను ఆకట్టుకునేలా సీఎంఆర్ నిర్వాహకులు వనస్థలిపురంలో నూతన షోరూం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీ, ఆల్ ఇండియా



ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్ మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. సీఎంఆర్ షాపింగ్ మాల్ నాలుగు రాష్ట్రాల్లో తన వ్యాపార కార్యకలాపాలను విస్తరించడంతో పాటు, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. 40 ఏళ్లుగా ప్రజల ఆదరణతో ముందుకు సాగుతూ 45వ బ్రాంచ్‌ను ప్రారంభించుకోవడం సంస్థ సాధించిన ప్రగతికి నిదర్శనమని తెలిపారు. నూతన బ్రాంచ్ ద్వారా పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత చేరువ కావడం సంతోషకరమన్నారు.రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎంఆర్ షాపింగ్ మాల్ అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్త్రాలు, ఆభరణాలను అందిస్తూ వినియోగదారుల ఆదరణ పొందుతోందన్నారు. నూతనంగా ప్రారంభించిన 45వ బ్రాంచ్‌లో అందుబాటులో ఉన్న ప్రత్యేక ఆఫర్లు, విభిన్న రకాల వస్త్రాలు, ఆభరణాలను పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం సీఎంఆర్ షాపింగ్ మాల్ చైర్మన్ మా ఊరి వెంకటరమణ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను ఆకర్షణీయమైన ధరలను అందించడంతోపాటు ప్రతి షాపింగ్‌ను ఒక మధురమైన అనుభూతిగా మార్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు, వినియోగదారుల ఆదరణతో మరిన్ని ప్రాంతాలకు తమ సేవలను విస్తరిస్తూ ముందుకు సాగుతున్నామని



తెలిపారు. ప్రారంభోత్సవ కానుకగా ప్రింటెడ్ క్రేప్ సారీ కేవలం 89 రూపాయలకే అందిస్తూ మరెన్నో అద్భుతమైన ఆఫర్లను అన్ని కేటగిరీస్లోనూ అందిస్తున్నామని తెలిపారు.మాజీ కౌన్సిలర్, యాదగిరిగుట్ట ఆలయ బోర్డు సభ్యురాలు పి.ఈశ్వరమ్మ యాదవ్ మాట్లాడుతూ.. సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం స్థానిక ప్రజలకు సంతోషకరమైన విషయమన్నారు. ఒకే చోట కుటుంబ సభ్యులందరికీ అవసరమైన వస్త్రాలు, ఆభరణాలు అందుబాటులో ఉండటం సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ అందిస్తున్న ప్రత్యేక ఆఫర్లు, రాయితీలను పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.సీఎంఆర్ షాపింగ్ మాల్ 45వ బ్రాంచ్ ప్రారంభంతో స్థానికంగా షాపింగ్ ప్రియులకు మరిన్ని అవకాశాలు అందుబాటులోకి వచ్చాయని నిర్వాహకులు తెలిపారు. అన్ని వయసుల వారికి, వివిధ అభిరుచులకు అనుగుణంగా వస్త్రాలు, ఆభరణాలతో పాటు ప్రత్యేక ఆఫర్లను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పి.కృష్ణ యాదవ్ తొలి కొనుగోలుదారుగా నిలిచారు.ఎల్బీనగర్ బిజెపి పార్టీ ఇన్చార్జి సామ రంగారెడ్డి, మాజీ కార్పొరేటర్, జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి,సంస్థ ప్రతినిధులు,స్థానిక ప్రముఖులు, అభిమానులు, వినియోగదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరెకటిక సంఘ అధ్యక్ష ఎన్నికలు వాయిదా



**హైదరాబాద్, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి) :** అక్టోబర్ 2న జరగాల్సిన తెలంగాణ రాష్ట్ర ఆరెకటిక సంఘం అధ్యక్ష ఎన్నికలు అనివార్య కారణాలతో వాయిదా వేసినట్లు ఎలక్షన్ కమిటీ చైర్మన్ జమాల్పూర్ బాలరాజ్, సెక్రటరీ చంద్రశేఖర్ తెలిపారు. పాత ఓటర్ లిస్ట్‌ను రద్దు చేసి కొత్త జాబితా రూపొందించనున్నట్లు, ఇందుకు సుమారు నాలుగు నెలలు పట్టే అవకాశం ఉందన్నారు. మండల, పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఓటర్లను గుర్తించి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎలక్షన్ కమిటీ సభ్యులు, అభ్యర్థులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

# పల్లవి మోడల్ స్కూల్‌లో ‘స్వచ్ఛత హీ సేవా--2026’ అవగాహన కార్యక్రమం





**బోయిన్‌పల్లి, అక్టోబర్ 1(ప్రజా జ్యోతి):** స్వచ్ఛత హీ సేవా--2026లో భాగంగా బోయిన్‌పల్లిలోని పల్లవి మోడల్ స్కూల్‌లో ట్రాఫిక్ తిరుమలగిరి డివిజన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఏసీపీ జి. శంకర్ రాజు మాట్లాడుతూ స్వచ్ఛత ప్రతి పౌరుడి బాధ్యత, సామాజిక కర్తవ్యమని అన్నారు.రోడ్లు, ఫుట్‌పాత్‌లు, కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా డస్ట్‌బిన్‌లను వినియోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల కాలువలు మూసుకుపోయి పర్యావరణం, ప్రజారోగ్యంతో పాటు ట్రాఫిక్‌పై కూడా ప్రభావం పడుతుందని తెలిపారు.క్లీన్ రోడ్ ,సేఫ్ రోడ్ భావనను ప్రతి ఒక్కరూ పాటించాలని, మార్పు మన నుంచే ప్రారంభం కావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నా ఇల్లు--నా బాధ్యత, నా వీధి--నా బాధ్యత, నా నగరం--నా బాధ్యత, నా దేశం--నా బాధ్యత” అంటూ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.

# 40 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న రాఘవేంద్ర నగర్ కాలనీ, స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులు ప్రారంభం

**రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**

**ఉప్పల్,అక్టోబర్ 01,ప్రజాజ్యోతి:**బీరప్ప గడ్డ డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీ లో జగదీశ్వర్ రెడ్డి ఇంటి నుండి వినాయక టెంపుల్ ఇరిగేషన్ నాలా వరకు సుమారు 40 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను ఎం ఎం సి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ వెన్నెల గౌడ్ ఏఈ రాజ్ కుమార్ తో కలిసి పనులను పర్యవేక్షించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం వారు మాట్లాడుతూ రాఘవేంద్ర నగర్ కాలనీలో వర్షపు నీటితో చాలా కాలంగా ఇబ్బంది పడుతున్న రాఘవేంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు వారి కార్యవర్గ సభ్యులు అభ్యర్థన మేరకు స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ నిర్మిస్తున్నామని వర్షాకాలంలో కాలనీ లో నివసించే ప్రజలకు వర్షపు నీటితో తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఈ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు, ఈ పైప్ లైన్ నిర్మాణం



ఒక నెల వ్యవధిలో పూర్తి చేస్తామని దీనికి కాలనీ వాసులు కూడా పనులు త్వరతగతిన పూర్తి అవ్వడానికి సహకరించాలని వారికి విజ్ఞప్తి చేయడం జరిగింది.
అదేవిధంగా కాంట్రాక్టర్ కూడా పనులు జరిగే సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎం ఎం సి ఉన్నత



అధికారులు కూడా తరచూ పర్యవేక్షణ ఉండే విధంగా త్వరత గతిన పనులు పూర్తయి విధంగా అన్ని చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, సభ్యులు కృష్ణారెడ్డి, విఠల్ రెడ్డి,యాకుబ్ రెడ్డి, లక్ష్మారెడ్డి కృష్ణయ్య, గోవర్ధన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ జంక్షన్ లో “అరైవ్ అలైవ్ “ అవగాహన కార్యక్రమం

**ఉప్పల్,అక్టోబర్ 01, ప్రజాజ్యోతి:** ఉప్పల్ జంక్షన్‌లో“అరైవ్ అలైవ్”రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ ఎస్. సంపత్ కుమార్ , ఉప్పల్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఇతర సిబ్బంది హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రజలకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పిస్తూ, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్ల డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ వినియోగం వంటి ప్రమాదకర చర్యల గురించి వివరించడం జరిగింది. అలాగే, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించడం, లేన్ క్రమశిక్షణను అనుసరించడం, ఇతర రహదారి భద్రతా నియమాల ప్రాముఖ్యతను తెలియ జేయడం జరిగింది. ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, బాధ్యతాయుతమైన రహదారి వినియోగదారులుగా వ్యవహరించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించి అందరి ప్రాణాలను కాపాడేందుకు సహకరించాలని సూచించడం జరిగింది, ధన్యవాదాలు తెలిపిన ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్



# క్యూర్ పరిధిలో బార్ల ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ

**క్యూర్ పరిధిలో 14 బార్లకు ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది.**

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):** ఈ మేరకు దరఖాస్తుదారులు బార్ల కోసం రూ. లక్ష దరఖాస్తు ఫీజుగా చెల్లించి, బార్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సికింద్రాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ జీవన్ కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.బార్లకు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 12వ తేదీ చివరి తేదీగా ఉందని ఆయన తెలిపారు.క్యూర్ పరిధిలోని 14 బార్లకు గ్రేటర్ హైదరాబాద్,సైబరాబాద్, మల్కాజిగిరి డి సి, ఈ ఎస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని అవకాశం ఉందని ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎక్సైజ్ సూపర్డెంట్ జీవన్ కిరణ్ తెలిపారు.

# మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వరరావుకు జాతీయ పురస్కారం

**బెస్ట్ కౌన్సిలర్ నేషనల్ అవార్డు--2026కు ఎంపిక**

**నవంబర్ 15న న్యూఢిల్లీలో అవార్డు ప్రదానం**




**అబ్దుల్లాపూర్‌మెట్ అక్టోబర్ 01(ప్రజాజ్యోతి)** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వరరావుకు అరుదైన గౌరవం దక్కింది. బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో అందజేసే ప్రతిష్ఠాత్మక బెస్ట్ కౌన్సిలర్ నేషనల్ అవార్డు--2026కు ఆయన ఎంపికయ్యారు. ప్రజాప్రతినిధిగా ప్రజలకు అందించిన సేవలు, ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన కృషిని గుర్తిస్తూ ఈ జాతీయ పురస్కారానికి ఆయన పేరును ప్రకటించినట్లు బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర కమిటీ వెల్లడించింది.

**న్యూఢిల్లీలో జాతీయ సదస్సులో అవార్డు ప్రదానం**

దేశ రాజధాని న్యూఢిల్లీలో నవంబర్ 15వ తేదీన నిర్వహించనున్న బహుజన సాహిత్య అకాడమీ 20వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా మండల కోటేశ్వరరావుకు ఈ అవార్డును అందజేయనున్నారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ హెచ్. విష్ణు ఆధ్వర్యంలో ఈ పురస్కార ప్రదాన కార్యక్రమం జరగనుంది. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవలందించిన ప్రతిభావంతులను గుర్తించి జాతీయ స్థాయిలో సత్కరించడంలో భాగంగా ఈ అవార్డును అందజేస్తున్నారు.

**మండల కోటేశ్వరరావు ఎంపికపై హర్షం**

మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వరరావు బెస్ట్ కౌన్సిలర్ నేషనల్ అవార్డు--2026కు ఎంపిక కావడం పట్ల ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ స్థాయిలో లభించిన ఈ గుర్తింపు ఆయన ప్రజాసేవకు దక్కిన గౌరవంగా పలువురు అభిప్రాయపడుతున్నారు. న్యూఢిల్లీలో జరిగే జాతీయ సదస్సులో ఆయన ఈ పురస్కారాన్ని అందుకోనుండటంతో స్థానికంగా ఆనందం వ్యక్తమవుతోంది. దేశంలోని 28 రాష్ట్రాల నుండి సుమారు 1000 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరు కాబోతుండడం మరో విశేషం.

# విద్యార్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచనా శక్తికి 'డెలిబరేషన్' వేదిక

**పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా సమాజంపై అవగాహన పెంపొందించాలి**

**నారాయణ హైస్కూల్ ప్రిన్సిపాల్ కుముదవల్లి.. ఏజీఎం హేమాంబర్**






**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 01(ప్రజాజ్యోతి)**:విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిలో సృజనాత్మకత, ప్రశ్నించే తత్వం, విశ్లేషణాత్మక ఆలోచనా శక్తిని పెంపొందించడమే లక్ష్యంగా నారాయణ హైస్కూల్ వనస్థలిపురం బ్రాంచ్‌లో నిర్వహించిన డెలిబరేషన్ గ్రాండ్ ఫినాలే వేడుకలు అట్టహాసంగా జరిగాయి. విద్యార్థులను కేవలం పాఠ్యపుస్తకాలు, పరీక్షలకే పరిమితం చేయకుండా సమకాలీన అంశాలపై అవగాహన కల్పిస్తూ, తమ అభిప్రాయాలను ఆత్మవిశ్వాసంతో వ్యక్తపరిచేలా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సామాజిక బాధ్యతలు, విద్యావ్యవస్థలో మార్పులు వంటి కీలక అంశాలపై లోతైన పరిశోధన చేసి, ఆధారాలు, గణాంకాలతో తమ వాదనలను వినిపించారు. అనుకూల, ప్రతికూల అంశాలను విశ్లేషిస్తూ, ఇతరుల అభిప్రాయాలను గౌరవిస్తూనే తమ ఆలోచనలను శాస్త్రీయంగా వివరించారు. ప్రాథమిక దశల్లో ప్రతిభ కనబరిచి గ్రాండ్ ఫినాలేకు ఎంపికైన విద్యార్థులు వేదికపై ఎంతో ఆత్మవిశ్వాసంతో, వాక్చాతుర్యంతో ప్రసంగించి సభికులను ఆకట్టుకున్నారు.విద్యార్థులను జీవిత సవాళ్లకు సిద్ధం చేయడమే లక్ష్యం: ప్రిన్సిపాల్ కుముదవల్లి

నారాయణ హైస్కూల్ వనస్థలిపురం బ్రాంచ్ ప్రిన్సిపాల్ కుముదవల్లి మాట్లాడుతూ.. విద్యార్థులను కేవలం పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యేలా కాకుండా, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సమర్థులుగా తీర్చిదిద్దడమే నారాయణ విద్యాసంస్థల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. డెలిబరేషన్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచనా ధోరణి, సంభాషణ నైపుణ్యాలు, సమస్యలను విశ్లేషించే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి వేదికలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఎంతగానో దోహదపడతాయని వివరించారు.

**విద్యార్థుల ప్రతిభకు డెలిబరేషన్ వేదిక: ఏజీఎం హేమాంబర్**

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏజీఎం హేమాంబర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీసేందుకు, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఇలాంటి వినూత్న కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తపరచడంతో పాటు, ఇతరుల ఆలోచనలను గౌరవించడం అలవర్చుకోవాలని సూచించారు. గ్రాండ్ ఫినాలేలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను అభినందించారు.

ఈ కార్యక్రమానికి ఆర్ఐ రవి ప్రసాద్, ఆర్అండ్‌డీ హెడ్ శివరంజని, డీన్ జోన్ కోఆర్డినేటర్ నరేష్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల ప్రదర్శనను ప్రశంసించారు. అకడమిక్ డీన్లు రామలింగం, శ్రీదేవి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ వేడుకలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం, గర్వం వ్యక్తం చేశారు. ఉత్సాహభరిత వాతావరణంలో డెలిబరేషన్ గ్రాండ్ ఫినాలే వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# కుంట్లూరు హైస్కూల్‌లో యూనిఫామ్స్ పంపిణీ చేసిన చైర్మన్ తవిటి రాజేశ్వరి



అబ్దుల్లాపూర్‌మెట్టు, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల్లో సమానత్వ భావనను పెంపొందించడంతో పాటు, పేద, ధనిక అనే తారతమ్యాలకు తావులేకుండా ప్రతి విద్యార్థి ఆత్మగౌరవంతో విద్యను అభ్యసించేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన రంగులతో కూడిన ఏకరూప దుస్తులను అందిస్తోంది. ఈ క్రమంలో కుంట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు నూతన యూనిఫామ్స్‌ను పంపిణీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తవిటి రాజేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌తో కలిసి విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ తవిటి రాజేశ్వరి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ఒకే రకమైన యూనిఫామ్స్ అందించడం ద్వారా వారిలో సమానత్వ భావన, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యార్థుల మధ్య ఆర్థిక స్థితిగతుల ఆధారంగా ఎలాంటి వ్యత్యాసాలు కనిపించకుండా, అందరూ సమానమేననే భావనను చిన్ననాటి నుంచే అలవర్చేందుకు ఏకరూప దుస్తులు దోహదపడతాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల గౌరవానికి ప్రాధాన్యతనిస్తూ నూతన రంగులతో యూనిఫామ్స్ అందించడం అభినందనీయమన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించడంతో పాటు, విద్యార్థుల్లో ఐక్యత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఏకరూప దుస్తులు కీలక పాత్ర పోషిస్తాయని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న యూనిఫామ్స్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవా స్ఫూర్తికి సన్మానం

**అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లకు కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్ సత్కారం**

**చేవెళ్ల, అక్టోబరు 1 (ప్రజా జ్యోతి):** సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని రామన్నగూడ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లను కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్ గురువారం ఘనంగా సత్కరించారు. శాలువాలు కప్పి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, సంక్షేమం కోసం అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడంతో పాటు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో వారు కీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణలో సేవలందిస్తున్న సిబ్బందిని గౌరవించడం స్ఫూర్తిదాయకమన్నారు.



# ఏలూరి శ్రీనివాస్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కృష్ణ యాదవ్




**శేరిలింగంపల్లి,అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి):** మన టి జి ఓ ఎస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, టీజీఈ జెఏసి సెక్రటరీ జనరల్ అంకితభావం కలిగిన నాయకుడు ఏలూరి శ్రీనివాస రావు కి జన్మదినోత్సవ శుభాకాంక్షలు! నిరంతరం ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా శ్రమిస్తూ,ప్రతి ఒక్కరికీ అండగా నిలిచే మీ నాయకత్వంలో నడవటం మాకెంతో గర్వకారణం. మీ ఆశయాలు, కృషి సమాజానికి ఉద్యోగ వర్గానికి ఎంతో మేలు చేకూరుస్తున్నాయి. మీరు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా,నవ్వుతూ ఉంటూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాను! ఏలూరు శ్రీనివాస్ పుట్టినరోజు ని ఘనంగా నిర్వహించుకున్న టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎం బి. కృష్ణ యాదవ్ కార్యదర్శి ఎంఐ ఖాదర్,మాజీ జనరల్ సెక్రెటరీ ఏ సత్యనారాయణ పటేల్,కేంద్ర సంఘ నాయకులు సహదేవ్,డాక్టర్ వెంకటేశ్వర్లు,డాక్టర్ రామారావు,వినోద్ కుమార్,వెంకటయ్య శ్రీరామ్, శ్రీని లక్ష్మణ్ గౌడ్,విజయ్.వెంకటరమణ. శౌకత్ హుస్సేన్ జిల్లా రెడ్డి,శిరీష రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఎస్బిఐ ఎల్ హెచ్ ఓ అమరావతి ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):** 'స్వచ్ఛతా హి సేవా 2026' ప్రచారంలో భాగంగా, ఎస్బిఐ ఎల్ హెచ్ ఓ అమరావతి హైదరాబాద్‌లోని ఈస్ట్ మారేడ్‌పల్లి పబ్లిక్ పార్క్‌లో ఏక్ దిన్, ఏక్ ఘంటా,ఏక్ సాత్ (ఒక రోజు, ఒక గంట,అందరం కలిసి) పేరుతో ఒక స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మొక్కలు నాటడం, పారిశుధ్య కార్మికుల (సఫాయి మిత్రుల) కోసం ఆరోగ్య శిబిరం నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు.సఫాయి మిత్రులకు వ్యక్తిగత రక్షణ కిట్‌లను పంపిణీ చేయడంతో పాటు,వారి సేవలను గుర్తించి వారిని సన్మానించారు.సిజిఎం సుశీల్ కుమార్ నేతృత్వంలో సీఎం సి సభ్యులు ఈ కార్యక్రమాన్ని నడిపించారు.వీరితో పాటు జిఎం ప్రఫుల్ల కుమార్ జెనా, జిఎం కుందన్ జ్యోతి, జీఎం విశాల్ సక్సేనా, డీజీఎం ఉ సి డి ఓ సుశీల్ కుమార్ హన్స్ మరియు ఇతర సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 100 మంది ఎస్బిఐ సిబ్బంది ఈ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.స్వచ్ఛత, సామాజిక సంక్షేమం, సామాజిక బాధ్యత పట్ల ఎస్బిఐ కి ఉన్న నిరంతర నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది.

# అనధికార నిర్మాణాలపై సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు ముమ్మరం







**శేరిలింగంపల్లి,అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అనధికార నిర్మాణాలపై మూడు జోన్లలో క్షేత్రస్థాయి తనిఖీలు,ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను సీఎంసీ బృందాలు కొనసాగించాయి.గుర్తించిన ఉల్లంఘనలపై నిర్దేశిత విధానం మరియు అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం చర్యలు చేపడుతున్నారు.నేటి ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా 10 అనధికార నిర్మాణాలను గుర్తించి,10 కూల్చివేతలు చేపట్టారు.4 నోటీసులు జారీ చేశారు.మూడు జోన్లలోనూ అనధికార నిర్మాణాల గుర్తింపు నుంచి తదుపరి చర్యల వరకు క్షేత్రస్థాయిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ కొనసాగుతోంది. గుర్తించిన ప్రతి కేసును నిర్దేశిత విధానం,అమల్లో ఉన్న భవన నిర్మాణ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలకు తీసుకెళు న్నారు.గుర్తించిన ప్రతి కేసుపై నిరంతర క్షేత్రస్థాయి పర్యవేక్షణ కొనసాగిస్తూ, సకాలంలో తదుపరి చర్యలు చేపట్టాలని సీఎంసీ కమిషనర్ సంబంధిత బృందాలను ఆదేశించారు.అనధికార నిర్మాణాలను నియంత్రించేందుకు సీఎంసీ పరిధిలో తనిఖీలు,ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు కొనసాగనున్నాయి.

# అంగన్‌వాడీ సిబ్బందికి ఎలిమినేటి నరసింహారెడ్డి సన్మానం

## మోదీ 25 ఏళ్ల ప్రజా సేవకు గుర్తుగా 'ఆంగన్ మిలన్ సేవ' కార్యక్రమం



**అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్ల నిరంతర సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ పిలుపు మేరకు 53, 56వ జీహెచ్‌ఎంసీ డివిజన్ల అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో 'ఆంగన్ మిలన్ సేవ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోహెడ, ఎన్‌ఎస్‌ఆర్ నగర్ కాలనీ, యాంజాల్, మన్నెగూడ, రాగన్నగూడ ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ, పౌష్టికాహార పంపిణీలో కీలకపాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయాలను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

**మహిళలు, చిన్నారుల సంక్షేమంలో కీలకపాత్ర**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పడమటి మమతారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వై. నారాయణ యాదవ్ మాట్లాడుతూ.. దేశ ప్రగతి కోసం ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజంలో మహిళలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు అంకితభావంతో సేవలందిస్తున్న అంగన్‌వాడీ సిబ్బందిని గౌరవించుకోవడం అభినందనీయమన్నారు. క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయాలు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం, గుడ్లు, బాలామృతం వంటి పోషకాహారాన్ని అందించడంలో ప్రభుత్వ పథకాల పాత్రను వివరించారు.

**నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**

ప్రజా సేవలో భాగంగా అంగన్‌వాడీ సిబ్బంది కృషిని గుర్తించి, వారిని సత్కరించాలనే ఉద్దేశంతో ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి సిబ్బందితో మమేకమై వారి సేవలను అభినందించడం ద్వారా సేవా కార్యక్రమాల ప్రాధాన్యతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్త రాంరెడ్డి, బల్దేవ్‌రెడ్డి, అర్జున్‌గౌడ్, యూసఫ్‌రెడ్డి, కరడి శ్రీలత అనిల్, వీణ, కోలన్ రవీందర్‌రెడ్డి, సురేష్ నందగిరి, గుండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జనాభా మార్పుల అధ్యయన ఉన్నత స్థాయి కమిటీని రద్దు చేయాలి..

## మహ్మద్ హబీబ్, జిల్లా కార్యదర్శి, ఆవాజ్ తెలంగాణ

**పరిగి, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జనాభా మార్పుల అధ్యయన ఉన్నత స్థాయి కమిటీ ( హెచ్ ఎల్ సిడిసి)ని వెంటనే రద్దు చేయాలని ఆవాజ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని, జనాభా మార్పులపై అధ్యయనం పేరుతో ఈ కమిటీని దురుద్దేశంతో ఏర్పాటు చేశారని సంస్థ ఆరోపించింది. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆవాజ్ తెలంగాణ జిల్లా కార్యదర్శి మహ్మద్ హబీబ్ మాట్లాడుతూ, మీడియా కథనాల ప్రకారం కమిటీ సేకరిస్తున్న సమాచారం అనుమానాస్పదంగా ఉందని పేర్కొన్నారు. మతాల వారీ గణాంకాలు, పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, ఎస్టీల మత మార్పిడి, భూ యాజమాన్యంలో మార్పులు, ఓటర్ల నమోదు, ఆధార్ కార్డుల జారీ వంటి అంశాలపై సమాచారం కోరుతున్నట్లు వెల్లడైందన్నారు. ఇవి సాధారణ జనాభా గణాంకాల పరిధిలోకి రావని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్‌ఐఆర్) ప్రక్రియ, జనగణన, భవిష్యత్ నియోజకవర్గాల పునర్విభజన (డిలిమిటేషన్) వంటి అంశాల నేపథ్యంలో ఈ కమిటీ కార్యకలాపాలను పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, ప్రజా ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం, మత సామరస్యంపై ప్రభావం చూపే అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

జనాభా ధోరణులను అంచనా వేయడానికి జనగణనే ప్రధాన ఆధారమని, ఇప్పటికే జనగణన ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో ప్రత్యేకంగా మరో కమిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కమిటీ ఏర్పాటుపై ప్రజాస్వామిక, లౌకిక శక్తులు స్పందించి తమ అభిప్రాయాలను వెల్లడించాలని



మహ్మద్ హబీబ్ కోరారు.

# ప్రత్యేక విద్యార్థుల క్రీడా ప్రతిభకు ప్రోత్సాహం

## భవిత కేంద్రంలో ఘనంగా మండల స్థాయి క్రీడా పోటీలు




**మోమిన్ పేట్: అక్టోబర్ 1(ప్రజా జ్యోతి )**ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని క్రీడా రంగంలో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ లో మండల స్థాయి ప్రత్యేక విద్యార్థుల క్రీడా పోటీలు భవిత కేంద్రం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా విద్యాధికారి అబ్దుల్ గని ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తున్న వివిధ సహాయ, సహకారాలను ప్రత్యేక ఉపాధ్యాయుల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థుల అభివృద్ధికి ప్రత్యేక ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలను అభినందించారు.అనంతరం భవిత కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా విద్యాధికారి, కేంద్రాన్ని అతి త్వరలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి కె. నర్సింలుకు సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు భవిత కేంద్రం ద్వారా మరింత మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు.క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులకు మొమెంటోలు, ప్రశంసా పత్రాలు, పతకాలు అందజేసి అభినందించారు. తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులు బహుమతులు అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె. నర్సింలు, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక ఉపాధ్యాయులు దండు రమేష్, షోయబ్, మోహన్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి భద్రతకు పామ్ పాండ్లు.. ఓటు హక్కుకు పకడ్బందీ నమోదు!

## మోమిన్ పేట్‌లో కలెక్టర్ దీపక్ తివారీ విస్తృత క్షేత్రస్థాయి తనిఖీలు



**మోమిన్ పేట్ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)**రైతులు పంట పొలాల్లో వర్షపు నీటిని సంరక్షించుకునేలా పామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, నీటి గుంతలు నిర్మించుకునేందుకు విస్తృతంగా అవగాహన కల్పించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. గురువారం మోమిన్ పేట్ మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించి వివిధ అభివృద్ధి పనులు, విద్యా, వైద్య, ఓటరు నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మండలంలోని కొల్కొంద గ్రామ పరిసరాల్లో వీబీజీ రామ్‌జీ కింద కొనసాగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. జలసిరి పథకం ద్వారా చేపడుతున్న నీటి సంరక్షణ పనులపై అధికారులతో సమీక్షించారు. గ్రామాల్లో పెద్ద సంఖ్యలో ఇంకుడు గుంతలు, పొలాల వద్ద నీటి గుంతలు ఏర్పాటు చేసేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు.భూగర్భ జలాలను పెంపొందించేందుకు నీటి సంరక్షణ నిర్మాణాలు ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. పనుల నాణ్యతలో రాజీ పడవద్దని, మస్టర్ రోళ్లను సక్రమంగా నిర్వహించాలని, కూలీలకు వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**కస్తూర్బా విద్యాలయ పనులు వేగవంతం చేయాలి**

చంద్రాయన్‌పల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. నూతన భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. విద్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మురుగునీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**పీహెచ్‌సీలో రికార్డుల పరిశీలన**

మోమిన్ పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అవుట్‌పేషెంట్ రిజిస్టర్, మందుల నిల్వ, ల్యాబ్, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలకు నిరంతర వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసూతుల వివరాలను వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు.

**18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలి**



మోమిన్ పేట్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. నూతన ఓటర్ల నమోదుకు సంబంధించిన ఫారం-6లను పరిశీలించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేయాలని, ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా రూపొందించాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని, తహసీల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీఓ సృజన సాహిత్య, వైద్యాధికారి బుచ్చిబాబు, ఎంఈఓ నర్సింలు, ఏపీఓ

# శంషాబాద్ జోన్ లో వీధి కుక్కల నిర్వహణకు చర్యలు

## డాగ్ క్యాచింగ్ వాహనాలు ప్రారంభించిన జోనల్ కమిషనర్ చంద్రకళ



**రాజేంద్రనగర్, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)** గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ జిహెచ్ఎంసి జోన ల్ ప్రేమతో జోనల్ కమిషనర్ చంద్రకళ శంషాబాద్ జోన్ కు సంబంధించిన వీధి కుక్కల నియంత్రణకు సంబంధించి డాగ్ క్యాచింగ్ వాహనాలను గురువారం శంషాబాద్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ చంద్రకళ లాంచనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్ జోన్ పరిధిలో వీధి కుక్కల సమస్యను నియంత్రించేందుకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టడంలో భాగంగా ఈ వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని ప్రజలందరికీ తెలియజేయడం ఏమిటంటే తమ ప్రాంతంలో వీధి కుక్కలకు సంబంధించిన సమస్యలు లేదా ఫిర్యాదులు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 040-21111111 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల సహకారంతో శంషాబాద్ జోన్ మరింత పరిశుభ్రంగా సురక్షితంగా తీర్చిదిద్దేందుకు జిహెచ్ఎంసి అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో మిసెస్ వర్ల్డ్ కప్ విజేతకు ఘన స్వాగతం

**రాజేంద్రనగర్, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)**



లఖ్‌నవ్ వేదికగా 50 దేశాల పోటీదారులతో జరిగిన మిసెస్ వర్ల్డ్ కప్ పోటీల్లో విజేతగా నిలిచిన ఆశా దీపిక తొలిసారిగా భారత్‌కు చేరుకున్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆమెకు కుటుంబ సభ్యులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. విజేతగా నిలిచి స్వదేశానికి వచ్చిన ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆశా దీపిక మాట్లాడుతూ తాను తెలంగాణలో పెరిగానని, ఆ తర్వాత యూఎస్ వెళ్లి అక్కడ ఏఐ టెక్నాలజీలో పని చేస్తున్నానని తెలిపారు. భారత ప్రభుత్వానికి చెందిన పలు ప్రాజెక్టుల్లో పని చేస్తూనే ఇంటర్నేషనల్ పేజెంట్రీ ప్రాజెక్టులోకి వెళ్లి మిసెస్ వరల్డ్‌గా గెలవడం గర్వంగా ఉందన్నారు. 50 దేశాల నుంచి పోటీదారులు రావడంతో పోటీ చాలా కఠినంగా ఉందని, హైదరాబాద్ నుంచి వెళ్లి ఇండియాకు ప్రాతినిధ్యం వహించి గెలవడం ఇంకా నమ్మశక్యంగా లేదన్నారు. తాను చేసే సర్వీసు చూసి ఇతరులు కూడా సర్వీసు చేయాలని కోరుకుంటున్నానని, అందరికీ ఆరోగ్యకరమైన ఆహారం అందాలన్నదే తన భవిష్యత్తు లక్ష్యమని, అందుకోసం దేశంలోనే కాక ఇతర దేశాల్లోనూ ప్రాజెక్టులు చేస్తున్నానని పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంపై పాలకూరి అశోక్ ధీమా వ్యక్తం

## ఎమ్మెల్సీ ఎన్నికలలో స్వాతంత్ర అభ్యర్థిగా పాలకూరి అశోక్

## నిరుద్యోగులు, బీసీలు, ఎస్సీ, ఎస్టీల సమస్యలే ప్రధాన ఎజెండా



**ఖైరతాబాద్; అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి) :** ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తాను విజయం సాధిస్తానని స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు 30 వేల మొదటి ప్రాధాన్యత ఓట్లు, 90 వేల రెండో ప్రాధాన్యత ఓట్లు వచ్చాయని, ప్రధాన పార్టీల అభ్యర్థులకు తాను గట్టి పోటీ ఇచ్చానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం దక్కడం లేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని విమర్శించారు.గత 15 ఏళ్లుగా నిరుద్యోగులు, తెలంగాణ సమాజం కోసం పనిచేస్తున్నానని తెలిపారు. తనపై పలు కేసులు నమోదైనా నిరుద్యోగుల సమస్యలపై పోరాటం కొనసాగించానన్నారు. ఆన్‌లైన్ ద్వారా లక్షలాది మందికి తక్కువ ఫీజుతో, ఉచితంగా విద్యాబోధన అందించానని అన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తన ప్రధాన ఎన్నికల నినాదమన్నారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. 33 జిల్లాల్లో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.తెలంగాణలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. విద్యకు బడ్జెట్‌లో 18 శాతం నిధులు కేటాయించి, విద్యా, వైద్య రంగాలను బలోపేతం చేసినప్పుడే సామాజిక తెలంగాణ సాధ్యమవుతుందని తెలిపారు.

# డయాజియో ఇండియా నుంచి సరికొత్త రూపంలో మెక్‌డొవెల్స్ నెం.1

**ఖైరతాబాద్,అక్టోబర్1(ప్రజాజ్యోతి) :** భారతదేశంలోని అతిపెద్ద బ్రాండ్‌లలో ఒకటైన మెక్‌డొవెల్స్ నెం.1ను డయాజియో ఇండియా కొత్త తరానికి అనుగుణంగా సరికొత్తగా ఆవిష్కరించిందని ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బ్రాండ్ 125 ఏళ్ల చరిత్రలో మైలురాయి వంటి ఈ పునరావిష్కరణ కేవలం ప్యాకేజింగ్ మార్పుకు పరిమితం కాదని, మెరుగైన బ్లెండ్‌ను, అదనపు స్కాచ్‌ను, ధైర్యమైన కొత్త ప్రీమియం గుర్తింపును జత చేస్తుందన్నారు. ఈ సందర్భంగా డియాజియో ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రుచిరా జైట్లీ మాట్లాడుతూ, ఇది ఇకపై అందుబాటు ధర గురించి మాత్రమే కాదు, నాణ్యత, నైపుణ్యం, అనుభవం గురించి కూడా" అన్నారు. 11 మార్కెట్లలోని 10,000 మందికి పైగా వినియోగదారులతో ఈ అంతర్దృష్టులను ధృవీకరించామని, దశాబ్దాలుగా నిర్మించుకున్న విశ్వాసం, పరిచయం, నాయకత్వాన్ని కాపాడుతూనే బ్రాండ్‌ను కొత్త తరానికి అనుగుణంగా అభివృద్ధి చేశామని ఆమె తెలిపారు. ఇది కేవలం పునఃప్రారంభం కాదని, భారతదేశపు మాస్ ప్రీమియం విస్కీ విభాగ భవిష్యత్తుకు నమూనా అని, మెక్‌డొవెల్స్ నెం.1ను మార్కెట్ లీడర్‌గానే కాక ఈ విభాగ భవిష్యత్తును తీర్చిదిద్దే బ్రాండ్‌గా నిలబెడుతుందని ఆమె పేర్కొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI

# దిగువన చెక్ డ్యామ్ నిర్మాణం

-రెండు గ్రామాల సంబంధాన్ని తెంచి వేశాయి!
-పాలకులు, అధికారుల పర్యటనకు దూరం
-వంతెన నిర్మాణానికి నాలుగు కోట్ల85 లక్షల నిధులు మంజూరు
-హడావుడిగా పనులు చేసిన కాంట్రాక్టర్ అర్ధంతరంగా వదిలేశాడు
-నీటిలో దాడుతున్న బొంకూరు ప్రజలు




**తాండూరు అక్టోబర్ 1 ప్రజా జ్యోతి** :- వికారాబాద్ జిల్లా తాండూరు మండలం బిజ్వార్ గ్రామపంచాయతీ పరిధిలోని ఓ అనుబంధ గ్రామం బొంకూర్ గ్రామ ప్రజల దీనగాత అంతా ఇంతా కాదు. ప్రతి ఏటా వర్షాకాలంలో ఒకటి రెండు రోజులపాటు రాకపోకలు నిలిచిపోయినప్పటికీ యధావిధిగా రాకపోకలు సాగేవి. గత ప్రభుత్వం కాగ్న నది పరిహాక ప్రాంతంలో నీటిని నిలువ చేయడం కోసం చెక్ డ్యాములు నిర్మించారు. ఇదే ఆ గ్రామ రాకపోకలకు అడ్డుగా మారింది. గ్రామానికి దిగిన ఉన్న ఖాంజాపూర్ గ్రామ సమీపంలో నిర్మించిన చెక్ డాం కారణంగా సుమారు మూడు కిలోమీటర్ల మేరకు నీరు నిలిచిపోయింది. దీంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు సాగించే దారి పూర్తిగా మూసుకుపోయింది. అంతకుముందు రెండు గ్రామాల మధ్య సాగే ప్రయాణం కోసం వంతెన నిర్మానించాలని పాలకులను కోరడంతో ప్రభుత్వం రూ 4 కోట్ల85 లక్షల గ్రామీణ రోడ్ల భవనాల శాఖ గ్రాంట్ ద్వారా నిధులను మంజూరు చేసింది. దీంతో టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ వంతెన నిర్మించేందుకు భారీ యంత్రాలతో హడవుడి చేసి రెండు గ్రామాల మధ్య వంతెన నిర్మాణం చేసే పనులను ప్రారంభించి అర్ధం తరంగా వదిలి వెళ్ళాడు. పనులు అర్ధంతరంగా ఆగిపోవడంతో చేసేది లేక ప్రభుత్వం మరోసారి రీ టెండర్ పిలిచే యోచనలో ఉండగా పాలకుల ఒత్తిడి మేరకు సదరు కాంట్రాక్టర్ పనులు పూర్తి చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు కనిపిస్తుంది. బొంకురు గ్రామం నుండి తాండూరు పట్టణానికి చేరుకునేందుకు ఈ నది నుండి కేవలం ఆరు కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి ఉండగా ప్రస్తుతం 14 కిలోమీటర్ల మేరకు ప్రయాణించాల్సి వస్తుందని ఆ గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు అధికారులు స్పందించి వంతెన నిర్మాణం పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు.

బిజ్వర్, బొంకూరు వంతెన నిర్మాణం పనులు త్వరలోనే ప్రారంభిస్తాం
పంచాయతి రాజ్ శాఖ ఏఈ నందిని రెడ్డి

తాండూరు మండలం బిజ్వార్ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం బొంకూర్ గ్రామాల మధ్యన వంతెన నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ రోడ్ల భవనాల శాఖ ద్వారా నాలుగు కోట్ల 85 లక్షల నిధులు మంజూరు అయ్యాయని తాండూరు పంచాయతీరాజ్ శాఖ ఏఈ నందిని రెడ్డి తెలిపారు. ఇదివరకు అర్ధంతరంగా ఆగిపోయిన వంతెన నిర్మాణం పనులు రానున్న దసరా అనంతరం తిరిగి పనులు కొనసాగుతాయని చెప్పారు.

## యంగ్ ఇండియా పోలీసు స్కూలుకు రెండు కోట్ల విరాళం

### ఎంవైకే సంస్థకు డీజీపీ కృతజ్ఞతలు

**హైదరాబాద్** : తెలంగాణ డీజీపీ సి. వి. ఆనంద్, యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ (వైఐపిఎస్) అకాడమిక్ బ్లాక్ నిర్మాణానికి ?2 కోట్ల సీఎస్సార్ అందించిన ఎంవైకే లాటిక్రెట్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ సిబ్బంది పిల్లలతో పాటు సాధారణ పౌరుల పిల్లలకు కూడా నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ పాఠశాలను అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇటువంటి సంస్థలు అందించే సహకారం వైఐపిఎస్ లో మెరుగైన మౌలిక వసతులను అభివృద్ధి చేయడానికి, విద్యార్థులకు ఎన్నో సంవత్సరాల పాటు ఉపయోగపడే సౌకర్యాలను కల్పించడానికి తమ ప్రయత్నాలకు ఎంతో విలువైన తోడ్పాటును అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సీఎస్సార్ ఫండ్ ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణ పనులను మరింత వేగంగా పూర్తి చేసేందుకు దోహదపడుతుందని డీజీపీ తెలిపారు. ఎంవైకే లాటిక్రెట్ మేనేజింగ్ డైరెక్టర్ మురళి యాదమా, అయన వారి బృందానికి ఈ కార్యక్రమంలో భాగస్వాములైనందుకు డీజీపీ కృతజ్ఞతలు తెలిపారు. వైఐపిఎస్ ద్వారా ప్రయోజనం పొందే విద్యార్థులకు వారి ఈ సహకారం చిరకాలం గుర్తుండిపోయే విలువైన మద్దతుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

## బీసీలకు కనీసం ఒక ఎమ్మెల్సీ స్థానం కేటాయించాలి

**రామాయంపేట** : మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2027 మార్చిలో ఖాళీ కానున్న రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో కనీసం ఒక స్థానాన్ని బీసీలకు కేటాయించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ స్థానాలను అగ్రకులాలకు కేటాయించే నిర్ణయంపై పునరాలోచించాల్సిన అవసరం ఉందన్నారు.రెండు స్థానాల్లో కనీసం ఒక స్థానాన్ని బీసీలకు కేటాయించి సామాజిక న్యాయాన్ని పాటించాలని కోరారు.ఒకవైపు కులగణన సామాజిక న్యాయం,బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తామని చెబుతూ మరోవైపు బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకపోవడం సరికాదన్నారు.బీసీలకు జనాభా ప్రాతిపదికన తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.పార్లమెంట్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బడుగు,బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తామని చెబుతున్నారని అదే విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలన్నారు.ఎమ్మెల్సీ స్థానాల విషయంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు పునరాలోచించి బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధీ కంభంపాటి విప్లవ కుమార్ రామాయంపేట పట్టణ అధ్యక్షులు పచ్చుంటి రాము బీసీ యువజన సంఘం ఉపాధ్యక్షులు చింతల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ బండారి ఉమా మహేశ్వరి దశదిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుల నివాళులు

**కురవి** : మండల కేంద్రానికి చెందిన బండారి రమేష్ సతీమణి, అంగన్వాడీ టీచర్ బండారి ఉమా మహేశ్వరి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో కురవి మండల కేంద్రంలోని వీరభద్ర ఏసీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఆమె దశదిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నివాళులర్పించారు.ఈ సందర్భంగా మహేశ్వరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కురవి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్, కురవి టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేంద్రకుమార్, సమన్వయ కమిటీ అధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు అంబటి వీరభద్ర గౌడ్, మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, కురవి ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు అవిరే మోహన్ రావు, బానోత్ తుకారం నాయక్, ఆలయ ధర్మకర్త సక్రు నాయక్, నేరడ సర్పంచ్ గౌతమి వెంకన్న, గ్రామ అధ్యక్షులు బానోతు లాల నాయక్, బాదావత్ రామకృష్ణ, రాములు వెంకన్న, కురవి మాజీ వార్డు సభ్యులు బానోతు లక్ష్మణ్ నాయక్, బీఎల్ఏ కురవి నాగరాజు, కాంగ్రెస్ నాయకులు బాలాజీ, రాములు, గుగులోతు బాలాజీ, దెబ్బేటి వెంకటయ్య, రామ్మూర్తి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు లేబర్ కార్డులు (ఈ శ్రామ్ ) అందజేశారు.



**యాచారం, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి)**: మండల పరిధిలోని తులేఖుర్దులో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సర్పంచ్ రమేశ్ నేతృత్వంలో కార్మికులకు లేబర్ కార్డులు (ఈ శ్రామ్ ) అందజేశారు. మొత్తం వందమందికి లేబర్ కార్డులను పంపిణీ చేశారు. పనిచేసే సమయంలో ప్రమాదవశాత్తు ప్రమాదానికి గురైతే లేబర్ కార్డులు ఉపయోగంగా ఉంటాయన్నారు. కార్డులతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. ఉప సర్పంచ్ శ్రీకాంత్, కోఆర్డినేటర్లు బ్రహ్మం, శ్రావణి పాల్గొన్నారు.

# తిరుమలగిరిలో ఘనంగా సెయింట్ థెరిసా వార్షిక పండుగ

**బోయిన్ పల్లి, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)** తిరుమలగిరిలోని సెయింట్ థెరిసా ఆఫ్ చైల్డ్ జీసస్ చాపెల్ ఆధ్వర్యంలో 16వ వార్షిక పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీ ఎన్. శ్రీగణేష్ హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. చాపెల్ ఫాదర్లు, కమిటీ సభ్యులు, యువజన సభ్యులు, స్థానిక క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.సెయింట్ థెరిసా ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో శాంతి, సంతోషం, ఆరోగ్యం, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అన్ని మతాలు, వర్గాల ప్రజలు పరస్పర గౌరవం, సోదరభావంతో కలిసి మెలిసి జీవించాలని ఆయన కోరారు.



# దేవాలయాల పాలకమండలి భర్తీకి నోటిఫికేషన్ విడుదల

వెల్లడించిన ఈవో నరేందర్




**తాండూరు అక్టోబర్ 1 ప్రజా జ్యోతి** :-దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ద్వారా తాండూర్ పట్టణం శ్రీ కాళికాదేవి దేవాలయం పాలక మండలి భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయగా,శ్రీ నగరేశ్వర దేవాలయం, శ్రీ సీతారంపేట హనుమాన్ దేవాలయం పాలకమండలి భర్తీకి డిప్యూటీ కమిషన్ కార్యాలయం ద్వారా నోటిఫికేషన్ జారీ చేసినట్లు తాండూరు శ్రీ కాళికా దేవి దేవాలయం ఈవో నరేందర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం లో గల శ్రీ కాళిక దేవి, దేవాలయం శ్రీయుత కమిషనర్ దేవాదాయ శాఖ హైదరాబాద్ గారు,సీతారంపేట హనుమాన్ దేవాలయం, శ్రీ నగరేశ్వర దేవాలయాల పాలక మండలి ( ట్రస్టు బోర్డు సభ్యుల )నియామకం కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ద్వారా నోటిఫికేషన్ జారీ చేసినట్లు చెప్పారు. ఇట్టి ఉత్తర్వు మేరకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు కోరడం జరిగిందన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నుండి 20 రోజులలో ఆసక్తి గలవారు దరఖాస్తులు చేయవలసిందిగా కోరారు. పూర్తిచేసిన దరఖాస్తులను దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయం రంగారెడ్డి జిల్లా వారికి సమర్పించాలని తెలిపారు. పైన తెలిపిన మరి దాస్ సమాచారం కోసం స్థానిక దేవాలయంలో ఈవో ను సంప్రదించాలని ఆయన కోరారు.

# దేవనూర్ లో మానవత్వం చాటుకున్న సర్పంచ్ రేణుకాదేవి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం.



**యాలాల్ అక్టోబర్ 1 ప్రజా జ్యోతి** యాలాల మండలం దేవనూర్ గ్రామానికి చెందిన నిరుపేద మహిళా కిందిగేరి శిలార్ బిఅనారోగ్యంతో మృతి చెందారు. శిలర్ బి అంత్యక్రియలకు గ్రామ సర్పంచ్ శ్రీమతి రేణుకాదేవి కిషన్ రావుమానవతా దృక్పథంతో స్పందించారు. వెంటనే వారి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ రేణుకాదేవి, ఈ సందర్భంగా మాట్లాడుతూ శిలర్ బి మృతి బాధాకరం. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. కష్టకాలంలో గ్రామ పంచాయతీ అండగా ఉంటుందని తెలిపారు.అంత్యక్రియల నిమిత్తం తన సొంతంగా ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. సర్పంచ్ చేసిన సహాయాన్ని గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ూవీజ డైరెక్టర్ మంత్రి వెంకటయ్య, దీ=ూ నాయకులు బోడ్కా మాలేషం, మెట్లి కృష్ణ, కిరణ్ కుమార్,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# భారతదేశంలోకి ల్యూర్ ప్రవేశం

బ్రాండెడ్ రియల్ ఎస్టేట్ను ప్రోత్సహించడానికి సిరిల్తో భాగస్వామ్యం



**ఖైరతాబాద్,అక్టోబర్1(ప్రజాజ్యోతి)** : ప్రపంచ లగ్జరీ సలహా మరియు బ్రాండ్ వ్యూహ వేదిక అయిన ల్యూర్ హోల్డింగ్స్, దేశవ్యాప్తంగా బ్రాండెడ్, లగ్జరీ మరియు అనుభవ ఆధారిత రియల్ ఎస్టేట్ అవకాశాలను గుర్తించి, భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సలహా మరియు మార్కెట్ ఇంటెలిజెన్స్ వేదికలలో ఒకటైన సిరిల్తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ భాగస్వామ్యం, బ్రాండెడ్ రియల్ ఎస్టేట్, లగ్జరీ హాస్పిటాలిటీ, మరియు జీవనశైలి, 300కు పైగా ప్రముఖ ఫ్యాషన్, జీవనశైలి, మరియు లగ్జరీ బ్రాండ్ల నెట్వర్క్కు ఇంటెలిజెన్స్, డెవలపర్ ఎకోసిస్టమ్, మరియు భారతదేశ రియల్ ఎస్టేట్ రంగంపై విస్తృతమైన అవగాహనతో మిళితం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ల్యూర్ హోల్డింగ్స్, లగ్జరీ ఫ్యాషన్, రిటైల్ కాన్సెప్ట్స్, బ్రాండ్ మోడలింగ్ చైర్మన్ మరియు సీఈఓ సాల్వేటర్ ఫెలోస్ మాట్లాడుతూ, రియల్ ఎస్టేట్ ద్వారా దీర్ఘకాలిక వృద్ధిని కోరుకునే లగ్జరీ, లైఫ్స్టైల్ మరియు హాస్పిటాలిటీ బ్రాండ్లకు నేడు భారతదేశం అత్యంత ఆకర్షణీయమైన అవకాశాలలో ఒకటిగా నిలుస్తోందన్నారు. ఈ సామర్థ్యాన్ని ఆలోచనాత్మకంగా మరియు వ్యూహాత్మకంగా వినియోగించుకోవడంలో సహాయపడటానికి, సిరిల్తో మా భాగస్వామ్యం అంతర్జాతీయ బ్రాండ్ నైపుణ్యాన్ని మరియు లోతైన స్థానిక మార్కెట్ అవగాహనను ఒకచోట చేర్చుతుంది." అని అన్నారు. సిరిల్ వ్యవస్థాపకుడు, సహ-వ్యవస్థాపకుడు మరియు చైర్మన్ అయిన విజయ్ సారథి మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోని అత్యంత ఉత్తేజకరమైన అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ఒకటి, మరియు ల్యూర్ హోల్డింగ్స్తో మా భాగస్వామ్యం ద్వారా, మేము ప్రపంచ బ్రాండ్ ఆలోచనలను స్థానిక మార్కెట్ అవకాశాలతో అనుసంధానించే ఒక వేదికను సృష్టిస్తున్నామన్నారు."

# ప్రమాద బాధితులకు పీఎం రాహత్ పథకం అండ

112కు ఫోన్ చేసి సకాలంలో ఆసుపత్రికి తరలించాలి: బచ్చు కృష్ణప్రియ మల్లారెడ్డి



**మేడ్చల్, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి)**: రహదారి ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో వైద్యం అందించి ప్రాణాలను కాపాడాలని మేడ్చల్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి బచ్చు కృష్ణప్రియ మల్లారెడ్డి కోరారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 2026 ఫిబ్రవరి 13 నుంచి అమల్లోకి వచ్చిన పీఎం రాహత్ పథకం కింద అర్హత కలిగిన ప్రమాద బాధితులకు గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స అందుతుందని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే 112కు ఫోన్ చేసి, బాధితుడిని సమీపంలోని పథకానికి అనుసంధానమైన ఆసుపత్రికి తరలించాలని సూచించారు. పోలీసు కేసుల భయంతో ప్రమాద బాధితులకు సహాయం చేయకుండా వెనుకడుగు వేయవద్దని కోరారు. ప్రమాద బాధితుడిని సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి 'రహ్-వీర్' పథకం కింద రూ.25 వేల వరకు ప్రోత్సాహకం, ప్రశంసా పత్రం అందించే నిబంధన ఉందని తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు వీడియోలు తీయడం కంటే ముందుగా బాధితుడికి సహాయం చేయాలని, పీఎం రాహత్ పథకం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని బచ్చు కృష్ణప్రియ మల్లారెడ్డి పిలుపునిచ్చారు.

# నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న స్పా సెంటర్పై పోలీసుల దాడి

ఉప్పల్ అక్టోబర్ 1 ( ప్రజా జ్యోతి ) :ఉప్పల్లోని హనుమసాయినగర్ కాలనీలో ఖేస్దిన్ షోరూమ్ పైన రెండో అంతస్తులో నిర్వహిస్తున్న డాన్ లీఫ్ సిగ్నేచర్ స్పా సెంటర్పై ఉప్పల్ పోలీసులు అక్టోబర్ 1న దాడి నిర్వహించారు.ఉప్పల్ ఎస్ఐ టి. మధుకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, ఉప్పల్ ఏసీపీ అనుమతితో పోలీసు సిబ్బంది, పంచ సాక్షులతో కలిసి తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో సందర్శకుల రిజిస్టర్ను సక్రమంగా నిర్వహించకపోవడం, వినియోగదారుల గుర్తింపు పత్రాలను భద్రపరచకపోవడం, రిసెప్షన్ వద్ద ట్రేడ్ లైసెన్స్ ప్రదర్శించకపోవడం వంటి నిబంధనల ఉల్లంఘనలు గుర్తించారు. మసాజ్ సమయంలో ప్రధాన ద్వారం, లోపలి గదుల తలుపులు మూసి ఉంచినట్లు గుర్తించారు.స్పా యజమాని గద్దమీది రాజశేఖర్ గౌడ్ (39)ను విచారించిన పోలీసులు, సందర్శకుల రిజిస్టర్ను పంచ సాక్షుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం విచారణ కొనసాగుతోంది.

# వృద్ధురాలి పై దాడి పుస్తెలతాడు అపహరణ

**యాచారం, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి)**: మండల పరిధిలో వృద్ధురాలిపై దాడిచేసి 4 తులాల బంగారు పుస్తెల తాడు అపహరించారు. సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. ఒంటరిగా ఉన్న ఓ వృద్ధురాలిని నమ్మించి, ఆమె మెడలోని 4 తులాల బంగారు పుస్తెల తాడును ఓ అపరిచిత మహిళ లాక్కెళ్లిపోయింది. చౌదర్పల్లికి చెందిన మారోజు వజ్రమ్మ (65) అనే వృద్ధురాలు గురువారం మధ్యాహ్నం తన ఇంట్లో ఉండగా అదే సమయంలో చీర కట్టుకుని, ముఖానికి గుడ్డ కప్పుకున్న ఒక గుర్తు తెలియని మహిళ వారి ఇంట్లోకి ప్రవేశించింది. ఆమెని మాయమాటలలో పెట్టి, సదరు అపరిచిత మహిళ, లోపలి గదిలో ఉన్న వజ్రమ్మపై ఒక్కసారిగా దాడి చేసింది. ఆమెను వెనుకకు నెట్టివేసి, మెడలోని సుమారు 4 తులాల బంగారు పుస్తెల తాడును, పుస్తెలను బలవంతంగా తెంచుకుని బయటకు పారిపోయింది. బాధితురాలు కేకలు వేస్తూ నిందితురాలి వెనుక పరిగెత్తినప్పటికీ, ఆమె అప్పటికే బయట పార్క్ చేసి ఉంచిన తన స్కూటీపై వేగంగా పారిపోయింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.